
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 75 హైదరాబాద్ ఆదివారం 05 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04






# కేటీఆర్ వర్సెస్ డీకే



## ఫాక్స్ కాన్ పై మాటల యుద్ధం

- కర్ణాటకు తరలించుకపోయేందుకు కుట్ర అంటూ ఆరోపించిన కేటీఆర్
- సీఎం కేసీఆర్ ను వదలుకుంటే రాష్ట్రం అదోగతి పాలవుతుందని హెచ్చరిక
- ఢిల్లీ, బెంగళూరు నుంచి పాలన కొనసాగుతుందన్న యువనేత
- అదంతా తప్పుడు ప్రచారం అంటూ కొట్టిపారేసిన డీకే
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న భయంతోనే గులాబీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న శివకుమార్

తెలంగాణ వీణ , హైదరాబాద్ : రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరుకుంది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు వాడివేడిగా సాగుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ యుద్ధం నువ్వా....నేనా అన్న చందంగా కొనసాగుతోంది. పోటీపోటీగా సవాళ్లు.... ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. నిన్నా, మొన్నటి వరకు రెండు పార్టీల మధ్య ఈ పరిస్థితులు నెలకొనగా....తాజాగా ఫాక్స్ కంపెనీ ఉదాంతం వచ్చి చేరింది. ప్రస్తుతం ఫాక్స్ కాన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఫ్యాక్స్ కాన్ కంపెనీ కోసం నాలుగేళ్ళు కష్టపడి రాష్ట్రానికి తీసుకొస్తుంటే.... గద్దల్లాగా కాంగ్రెస్ నేతలు బెంగళూరుకు తీసుకొళ్లేందుకు కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేటీఆర్ చేసిన ప్రకటనతో ఒక్కసారిగా ఇరుపార్టీల మధ్య సరికొత్త జంగ్ కు ఆజ్యం పోసినట్లు అయింది. రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఫాక్స్‌కాన్ కంపెనీని బెంగళూరుకు తీసుకెళ్లేందుకు కర్నాటక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ గత నెల 25వ తేదీన ఫ్యాక్స్ కాన్ సంస్థకు లేఖ రాశారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ కూడా ముగియ లేదు కానీ....అప్పుడే తెలంగాణపై కర్ణాటక పెత్తనం మొదలైందని విమర్శించారు. దీనిపై శివకుమార్ స్పందించారు. ఇదంతా అబద్ధమన్నారు. అసలు ఆ లెటర్ తాను రాసింది కాదని శివకుమార్ స్పష్టం చేశారు. ఆ లెటర్ ఒక బోగస్ (ఫేక్) అంటూ కొట్టిపారేశారు. దీనిపై ఆయన కర్ణాటక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ లో కంప్లెయింట్ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న భయంతోనే బీఆర్ఎస్ నేతలు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కానీ కేటీఆర్ మాత్రం ఇందులో శివకుమార్ హస్తం ఉందని తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రలను సంధించారు. శనివారం జలవిహార్ లో బీఆర్ఎస్ కు మద్దతుగా జరిగిన రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ను రాష్ట్ర ప్రజలు వదలుకుంటే తెలంగాణ అధోగతి అవుతుందని హెచ్చరించారు. మళ్ళీ చీకటి రోజులు వస్తాయన్నారు. రాష్ట్రంలో పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఢిల్లీ, బెంగళూరు నుంచి పాలన


మిగతా 2లో..

# ప్రభావం లేని పార్టీకి పదకొండు సీట్లు

## బీజేపీకి తప్పని తిప్పలు

- అభ్యర్థులు దొరక్క అష్టకష్టాలు
- జనసేనకు అడిగినన్ని సీట్లు ఇచ్చిన బీజేపీ
- జనసేనకు ఇచ్చిన సీట్లతో కలిపి మొత్తం 99 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
- మిగిలిన 20 సీట్లపై బీజేపీ కసరత్తు

2లో..





# కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం ప్రాజెక్టు బలి

## రూపొందించిన డిజైన్ ఒకటి.. నిర్మించింది మరొటి
## కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలి
## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

తెలంగాణ వీణ , హైదరాబాద్ : కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం ప్రాజెక్టు బలైందని టీపీసీసీ చీఫ్ ధ్వజమెత్తారు. ఆయన ధనదాహానికి మేడిగడ్డ కుంగిందని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన రేవంత్ రూపొందించిన డిజైన్ కు భిన్నంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ డొల్లతనాన్ని కేంద్ర కమిటీ బయటపెట్టిందన్నారు. కాళేశ్వరం మీద ఇంత రాద్ధాంతం జరుగుతున్నా కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదు ? అని ప్రశ్నించారు. అయితే తన మేధస్సుతో కాళేశ్వరం నిర్మాణం జరిగిందన్న కేసీఆర్... ఇప్పుడు దీన్ని చిన్నదిగా చూపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిర్మాణంలో లోపాలు, అవినీతి జరిగిందనే ప్రభుత్వం వివరాలను దాచిపెట్టిందన్నారు. కాళేశ్వరం జరిగిన అవినీతిపై ఎందుకు విచారించడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై కేంద్రం

మిగతా 2లో..

# 'బండి'మతి తప్పింది!



తెలంగాణ వీణ , హైదరాబాద్ : బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవి పోయాకా.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మతి తప్పిందని రేవంత్ వ్యాఖ్యానించారు. ఆయన్ను పదవి నుండి తప్పించిన తర్వాత బండి సంజయ్ బుర్ర పని చేస్తున్నట్టు లేదని సెటైర్లు వేశారు. కేంద్ర జలశక్తి మంత్రి పరిధిలో ఉండే కమిటీనే.. తప్పు జరిగిందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అవినీతిని వదలను అని చెప్పే మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. నివేదిక మీద చర్యలు తీసుకో అంటే.. రాష్ట్రంలో అధికారం లోకి వస్తే చర్యలు తీసుకుంటా అని చెప్పడం ఏంటని బండి సంజయ్ ను ఉద్దేశించి చెప్పారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి

మిగతా 2లో..

CPI

# కొత్తగూడెం సీపీఐకే!

- అధికారంలోకి వచ్చాకా మరో ఎమ్మెల్సీ ఆఫర్ చేసిన కాంగ్రెస్.. ఒకే అన్న సీపీఐ
- ఉమ్మడి ఖమ్మంలో బీసీలకు కాంగ్రెస్ నో టిక్కెట్
- మునుగోడులో ఫ్రెండ్లీ పోటీ..?
- రాజగోపాల్ రెడ్డి మెడపై కత్తి

తెలంగాణ వీణ , హైదరాబాద్ : అనేక చర్చలు.. భేటీల తర్వాత ఎట్టకేలకు కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు ఖరారైంది. అనేక ఊహాగానాలకు తెరదించుతూ.. తెలంగాణలోనే 'హాట్'సీటు అయిన కొత్తగూడెం సీపీఐకు కేటాయిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఓ ఎమ్మెల్సీ సీటు ఇచ్చేందుకు హామీ ఇచ్చింది. అయితే మునుగోడు సీటు కోసం పట్టుబడిన సీపీఐకి 'నో'అన్న కాంగ్రెస్.. అక్కడ స్నేహపూర్వక పోటీకి సమ్మతించింది. కాంగ్రెస్ ప్రతిపాదనను ఇటు సీపీఐ సైతం అంగీకరించడంతో ఆయా పార్టీల మధ్య పొత్తు అంశం తేలిపోయింది. అయితే..

మిగతా 2లో..



# సీఎం కేసీఆర్ రెండో విడత ప్రచార షెడ్యూల్ ఇదే

- 16 రోజుల్లో 54 సభలలో పాల్గొననున్న కేసీఆర్
- 17న కరీంనగర్, 22న కొడంగల్‌లో ప్రజా ఆశీర్వాద సభలు
- 25న హైదరాబాద్, 26న దుబ్బాక, 28న గజ్వేల్‌లో సభలు

2లో..

# కేటీఆర్ వర్సెస్ డీకే

మొదటిపేజీ తరువాయి..
కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో నెలకొల్పిన అనేక కంపెనీలను అప్పుడే బెంగళూరుకు తరలించేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని మండిపడ్డారు. ఈ కంపెనీ కోసం కొంగరకాలన్ లో 200 ఎకరాలు కూడా కేటాయించామన్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతుండగా... వచ్చే సంవత్సరం మే నుంచి ఉత్పత్తులు కూడా అందుబాటులోకి రానుననాయన్నారు. ఈ కంపెనీ వల్ల కొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రాకపోతే ఏం జరుగుతది అనే దానికి ఇది ఒక చిన్న ఉదహరణ మాత్రమేనని కేటీఆర్ అన్నారు. ఢిల్లీ చేతిలో మన జుట్టు ఇస్తే. కొట్లాడే మొనగాడు, రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షించే నాయకుడు లేకపోతే పరిస్థితి ఇలానే తయారవుతుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌కు బెంగళూరు అడ్డా అయిపోయిందన్నారు. ఇవాళ కాంగ్రెస్ టికెట్లు ఢిల్లీలో కాకుండా, బెంగళూరులో కూడా డిసైడ్ అవుతున్నాయన్నారు. పైసలన్నీ బెంగళూరులో దొరుకుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు ఉండాలన్నది ప్రజలు నిర్ణయించాలన్నారు. ఇంత కష్టపడి అభివృద్ధి చేసుకున్న రాష్ట్రాన్ని ఎవరి చేతిలోనో పెడదమా ఆలోచించండి అని అన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ళు ప్రభుత్వం నడిపినప్పుడు కొన్ని తప్పులు ఉంటాయన్నారు. తెలంగాణ బిడ్డలుగా ఈ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించామా? లేదా? అని ఆలోచించాలన్నారు.చిన్న చిన్న సమస్యలు ఉంటే అందరం కలిసి పరిష్కరించుకుందామన్నారు.కేసీఆర్ లాంటి నాయకుడు ఉంటేనే మన రాష్ట్రం మన పిల్లలు సురక్షితంగా ఉంటారన్నారు.

# సీఎం కేసీఆర్ రెండో విడత ప్రచార షెడ్యూల్ ఇదే

మొదటిపేజీ తరువాయి..
ముఖ్యమంత్రి కేసీఆర్ రెండో విడత ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 13వ తేదీ నుంచి 28వ తేదీ వరకు 54 సభల్లో పాల్గొంటారు. ఈ నెల 17న కరీంనగర్, 22న కొడంగల్, 25న హైదరాబాద్, 26న దుబ్బాక, 28న గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొననున్నారు. కేసీఆర్ ఇప్పటి వరకు 30 నియోజకవర్గాల్లో సభలకు హాజరయ్యారు. ఈ నెల 9వ తేదీ వరకు మరో 12 సభలకు హాజరు కానున్నారు. సీఎం కేసీఆర్ 9వ తేదీన గజ్వేల్‌లో, కామారెడ్డిలలో నామినేషన్ దాఖలు చేస్తారు.

13వ తేదీన దమ్మపేట, బూర్గంపాడు, నర్సంపేట,
14వ తేదీన పాలకుర్తి, హాలియా, ఇబ్రహీంపట్నం,
15వ తేదీన బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి, మెదక్,
16వ తేదీన అదిలాబాద్, బోథ్, నిజామాబాద్ రూరల్, నర్సాపూర్,
17వ తేదీన కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల,
18వ తేదీన చేర్యాల,
19వ తేదీన అలంపూర్, కొల్లాపూర్, నాగర్ కర్నూలు, కల్వకుర్తి,
20వ తేదీన మానకొండూరు, స్టేషన్ ఘనపూర్, నకిరేకల్, నల్గొండ,
21వ తేదీన మధిర, వైరా, డోర్నకల్, సూర్యాపేట,
22వ తేదీన తాండూరు, కొడంగల్, మహబూబ్ నగర్, పరిగి,
23వ తేదీన మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్ చెరు,
24వ తేదీన మంచిర్యాల, రామగుండం, ములుగు, భూపాలపల్లి,
25వ తేదీన హైదరాబాద్,
26వ తేదీన ఖానాపూర్, జగిత్యాల, వేములవాడ, దుబ్బాక,
27వ తేదీన షాద్ నగర్, చేవెళ్ల, ఆందోల్, సంగారెడ్డి,
28వ తేదీన వరంగల్, గజ్వేల్

### అంబటి రాయుడు పొలిటికల్ ఇన్నింగ్స్

# ఆ పార్టీ నుంచే?

తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : రాజకీయాల్లోకి రావాలనుంది అంటూ యువ క్రికెటర్ అంబటి రాయుడు తన మనసులో మాటను రాజమండ్రి వేదికగా తాజాగా మీడియా ముందు పంచుకున్నారు. తాను ప్రస్తుతం రాజకీయాల గురించే ఆలోచిస్తున్నాను అని అంటున్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నాను అని ఆయన చెబుతున్నారు.ఇక జగన్ పరిపాలన బాగుందని అంబటి రాయుడు కితాబు ఇచ్చారు. యువ రాజకీయ నేతలకు జగన్ స్ఫూర్తి అని కూడా అంటున్నారు. ఇదిలా ఉంటే కొన్నాళ్ళ క్రితం అంబటి రాయుడు జగన్ని కలిసి వచ్చారు. అప్పట్లో ఆయన వైసీపీలో చేరుతారు అని ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. ఎందువల్లనో అది ఆగింది. ఇపుడు మళ్లీ అంబటి రాయుడు రాజకీయాల గురించి మనసు విప్పారు. అది కూడా వైసీపీ యువ ఎంపీ మార్గాని భరత్ చేపట్టిన ఒక అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటూ ఆయన పొలిటికల్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తాను అని అంటున్నారు.అంబటి రాయుడు రాజకీయాల్లోకి వస్తే ఎక్కడ నుంచి పోటీ అంటే ఆయన గుంటూరు ఎంపీగా వైసీపీ తరఫున రంగంలో ఉంటారని అంటున్నారు. బలమైన సామాజికవర్గానికి చెందిన అంబటి రాయుడు వైసీపీని మురిపించి ఊరిస్తున్న గుంటూరు ఎంపీ సీటుని ఈసారి అయినా గెలిపించి తీసుకుని వస్తారా అన్నదే చర్చగా ఉంది.అంబటి రాయుడుకు సొంత ఇమేజ్ ఉంది. యూత్ లో క్రేజ్ ఉంది. క్రికెటర్ గా కూడా మంచి ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన వెనక బలమైన సామాజికవర్గం ఉంది. ఇవన్నీ ప్లస్ పాయింట్లే అంటున్నారు. ఇక అంబటి రాయుడు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తున్నాను అని అంటున్నారు. మరి ఆయన ప్రజలతో మాట్లాడినపుడు వైసీపీ కచ్చితంగా గెలిచి తీరుతుందని ఏమైనా అంచనాలు అందాయా అన్నది చూడాలి. కొన్ని నెలల క్రితం మాట్లాడినపుడూ ఆయన వైసీపీకి ఫేవర్ గా మాట్లాడారు, ఇపుడు కూడా జగన్ ఈజ్ గ్రేట్ అంటున్నారు. అంటే ఏపీలో ఎప్పటికపుడు రాజకీయ పరిణామాలు మారుతున్నా అంబటి వాయిస్ లో మాత్రం ఎక్కడా తేడా రావడంలేదు.పైగా ఆయన వైసీపీ పాలన బాగుంది అని అంటున్నారు. తెలుగుదేశం జనసేన కూటమి కట్టాయి. చంద్రబాబు అరెస్ట్ తరువాత బాబుకు పెద్ద ఎత్తున సానుభూతి వచ్చిందని కూడా ప్రచారం సాగుతొంది. మరి ఇవన్నీ అంబటి రాయుడు దృష్టిలోకి రావడంలేదా అన్నది కూడా ప్రశ్నలుగా ఉన్నాయి. పోటీ చేస్తే వైసీపీ నుంచే చేయాలి. ఎంపీగా చేయాలి అని అంబటి రాయుడు ఫిక్స్ అయిపోయారా లేక ఏపీలో గెలుపు గుర్రంగా వైసీపీ ఉందని ఆయన భావిస్తున్నారా అన్న దాని మీద చర్చ అయితే సాగుతోంది. మొత్తానికి అంబటి బ్యాట్ ఈసారి పొలిటికల్ రూట్ ని తీసుకుంటోంది అని చెప్పవచ్చు.



# ప్రభావం లేని పార్టీకి పదకొండు సీట్లు

జనసేన పార్టీ

తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణలో పెద్దగా ప్రభావం లేని జనసేన పార్టీకి పదకొండు సీట్లను బీజేపీ ఇచ్చింది. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు దొరక్క అష్టకష్టాలు పడుతోన్న బీజేపీ పొత్తుల్లో భాగంగా జనసేన కోరినన్ని సీట్లను బీజేపీ ఇవ్వడం గమనార్హం. ఇప్పటికే ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా జనసేన పార్టీ ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ - జనసేన పార్టీలు ఉమ్మడిగా అభ్యర్థిలను రంగంలోకి దింపుతున్నాయి. ఈ మేరకు కుదిరిన పొత్తుల్లో ఎక్కువగా గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జనసేనకు సీట్లను కమలం పార్టీ కేటాయించింది. వాటిలో కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, నాంపల్లి, మల్కాజిగిరి, తాండూరు, కోదాడ, నాగర్ కర్నూల్, ఖమ్మం, కొత్తగూడెం, వైరా, అశ్వరావుపేట స్థానాలను పవన్ పార్టీకి బీజేపీ కేటాయించింది. ఇప్పటికే మూడు విడతల్లో 88 మంది అభ్యర్థులను బీజేపీ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా జనసేనకు 11 సీట్లు కేటాయించడంతో మొత్తం 99 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు అయ్యింది. ఈ క్రమంలో మొత్తం 119 స్థానాలకు గానూ మిగిలిన 20 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేయాల్సివుంది. త్వరలో కసరత్తు పూర్తి చేసి అభ్యర్థులను ప్రకటించేందుకు బీజేపీ సమాయాత్తమవుతోంది. జనసేన ఆవిర్భవించిన తర్వాత తొలిసారిగా 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి జనసేన అభ్యర్థిని నిలబెట్టింది. ఈసారి బీజేపీతో కలిసి అసెంబ్లీ బరిలోకి దిగుతుంది. అయితే జనసేనాని పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని జోరుగా చర్చ జరుగుతోంది. అయితే జనసేన పోటీ చేసే స్థానాల్లో మాత్రమే పవన్ ప్రచారం చేస్తారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

# కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం ప్రాజెక్టు బలి



మొదటిపేజీ తరువాయి..
ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. బాధ్యులపై తక్షణమే క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 తర్వాత.. కాళేశ్వరం అవినీతి పరులు, బాధ్యుల తాటా తీస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ప్రాజెక్టు అంచనాలు, పెంచిన వ్యయం, ఖర్చు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**బాధ్యులపై చర్యలేవీ..?**

మేడిగడ్డ కుంగడానికి బాధ్యులైన వారిపై కేసీఆర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ ప్రశ్నించారు. 2014 నుంచి 2018 వరకు హరీష్ రావు దగ్గర నీటిపారుదల శాఖ ఉందన్న రేవంత్ 2019 నుంచి ఇప్పటి వరకు ఆ శాఖ కేసీఆర్ దగ్గరే ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఒప్పందంలో ఒక రేటు తర్వాత పనులు ప్రారంభించిన తర్వాత రివైజ్డ్ పేరిట అంచనాలను పెంచుకుంటూ కమీషన్లను దండుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంలో కూడా రూ. 80 వేల కోట్లు అగ్రిమెంట్ లో పెట్టి రూ. లక్ష 50 వేల కోట్లకు అంచనాలను పెంచారని తెలిపారు. ఆర్థిక ఉగ్రవాది కేసీఆర్ అని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం ఆర్థిక ఉగ్రవాద కుటుంబం అంటూ నిప్పులు చెరిగారు. ఈ టెర్రరిస్టులను కేంద్రం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేసీఆర్‌ను కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారులతో ఓ కమిటీని వేసి కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్నీ పరిశీలించి నివేదిక ఇవ్వాలనీ, దాని ఆధారంగా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే... 2014-2023 వరకూ కాళేశ్వరం వెనక మంత్రి హరీష్ రావు, సీఎం కేసీఆర్ ఉన్నారన్న ఆయన.. వారిద్దర్నీ వెంటనే పదవుల నుంచి తొలగించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.అలాగే.. సీతారామ ప్రాజెక్టు ఒప్పంద సమయంలో నిర్మాణ వ్యయం రూ. 270 కోట్లు ఉంటే తర్వాత దాన్ని రివైజ్డ్ కింద రూ. 500 కోట్లకు పెంచారని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ను కేసీఆర్ బంధువుకు చెందిన ప్రతిమ సంస్థకు ఇచ్చారన్నారు. అగ్రిమెంట్ సమయంలో తక్కువ ధరకు ఇచ్చి.. రేవైజ్ లో ధర పెంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కాళేశ్వరంగా మారిన ప్రాణహిత...!**

కాంగ్రెస్ మొదలు పెట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని రేవంత్ ఆరోపించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆయన ఆలోచనలు మారి.. ఆశలు పెరిగాయన్నారు. ప్రాజెక్టుల రీ డిజైనింగ్ అనే పదం కనిపెట్టారని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజుల ప్లానింగ్ వేరు, నిర్మాణం వేరు కాబట్టే అవి మునిగిపోతున్నాయని వ్యాఖ్యానించారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అడిగే ప్రశ్నలకు కేసీఆర్ సమాచారం ఇవ్వడం లేదన్నారు.

# కొత్తగూడెం సీపీఐకే!

మొదటిపేజీ తరువాయి..
సీపీఐతో పొత్తు చర్చల్లో కాంగ్రెస్ తీసుకున్న రెండు నిర్ణయాలపై కాంగ్రెస్ వర్గాల్లో మళ్లీ నెగిటివ్ ప్రచారం మొదలైంది. ప్రస్తుతం రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు ఉన్న బీసీ సామాజికవర్గానికి ఎక్కువ టిక్కెట్లు కేటాయించాలంటూ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది అసెంబ్లీ సెగ్మెంట్లలో పాలేరు, కొత్తగూడెం, ఖమ్మం జనరల్ స్థానాలుంటే మిగిలిన అన్ని స్థానాలు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ అయి ఉన్నాయి. ఈ క్రమంలో మూడు నెలల క్రితమే పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పాలేరు టిక్కెట్టు ఖరారు చేసిన కాంగ్రెస్ ఖమ్మం సీటును మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కేటాయించింది. దీంతో కొత్తగూడెం సీటును కచ్చితంగా బీసీకే కేటాయిస్తారనే ప్రచారం జరిగింది. దీంతో అక్కడ్నుంచీ పోటీకి సిద్ధమైన బీసీ వర్గానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి కృష్ణ, టీపీసీసీ సభ్యుడు నాగాసీతారాములును కాదని కాంగ్రెస్ ఆ సీటును సీపీఐకి కేటాయించింది. దీంతో ఇప్పటికే అక్కడ ప్రచారాన్ని మొదలుపెట్టిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీకి మార్గం సుగమమైంది. దీంతో ఇప్పటికే మూడు జనరల్ స్థానాల్లో రెండు సీట్లను అగ్రవర్గాలకు కేటాయించిన కాంగ్రెస్.. కొత్తగూడెం స్థానాన్ని కచ్చితంగా తమకే కేటాయిస్తుందనే నమ్మకంతో ఉన్న బీసీ నేతల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీంతో ఇప్పటికే అనుచరులు, కార్యకర్తల ఒత్తిడిని ఎదుర్కొంటోన్న బీసీ నేతలు తమ రాజకీయ భవిష్యత్తుపై సమాలోచనలు చేస్తున్నారు. మరోవైపు.. మునుగోడు సీటు ఇచ్చేందుకు వ్యతిరేకించిన కాంగ్రెస్ అక్కడ స్నేహపూర్వక పోటీకి సమ్మతించడాన్ని కాంగ్రెస్ వర్గాలు సెల్ఫ్ గోల్‌గా భావిస్తున్నాయి. కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న మునుగోడు నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని తన అభ్యర్థిగా బరిలో దించిన కాంగ్రెస్ అదే సమయంలో సీపీఐనూ పోటీలో ఉండేలా సమ్మతించడాన్ని ఆ నియోజకవర్గ నేతలు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం నియోజకవర్గంలో ఎన్నికల ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదీలావుంటే.. బీజేపీలో ఉన్న తన తమ్ముడు రాజగోపాల్‌రెడ్డిని కాంగ్రెస్ లో తీసుకువచ్చేందుకు అధిష్టానం స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు మునుగోడు నుండి బరిలో ఉన్న రాజగోపాల్ రెడ్డి.. అక్కడ బలంగా ఉన్న సీపీఐను ఢీ కొని గెలుస్తారా..? లేదా..? అనే చర్చ హాట్‌టాపిక్‌గా మారింది. ఇదీలావుంటే.. రానున్న రోజుల్లో మునుగోడు నుండి బరిలో దిగకుండా సీపీఐని ఒప్పించే ఆలోచనతో ఏఐసీసీ ఉన్నట్టు సమాచారం.

# ‘బండి’మతి తప్పింది!

మొదటిపేజీ తరవాయి..
రాదు.. విచారణ జరపం అని చెప్పదలుచుకున్నరా అని ప్రశ్నించారు. ఎన్నికల పర్యటనకు వస్తున్న నరేంద్ర మోడీ కూలిన మేడిగడ్డను ఎందుకు చూడడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల పర్యటన కాదు.. మేడిగడ్డ పర్యటన చేసి అప్పుడే ఓట్లు అడగాలని మోడీని డిమాండ్ చేశారు. తప్పు సరిదిద్దుకోవాల్సిన కేటీఆర్ ఆ విషయాన్ని పట్టించుకోకుండా రాహుల్ గాంధీని, తనను తిడుతున్నారని మండిపడ్డారు. రిటైర్ అధికారి మురళీధర్ రావు కు కాళేశ్వరం నిర్మాణ బాద్యతలు ఇచ్చి తప్పు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి.. ముందుండి ఉద్యమాన్ని నడిపించిన ప్రొఫెసర్ కోదండరాంను తెలంగాణ వ్యతిరేకి అంటే జనం చెప్పుతో కొడతారన్నారు. బీఆర్ఎస్ మొదట టీడీపీతో జత కలిసిందన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వరే బీఆర్ఎస్ లో చేరారన్నారు. ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న కే.ఏ.పాల్ బీఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నట్టా? అని ప్రశ్నించారు.

### కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. కేసీఆర్, హరీశ్ రావుల వ్యాఖ్యలను ఆయన ఖండించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికలు వచ్చిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌ను కించపరిచేలా ప్రసంగాలు చేయడం బీఆర్ఎస్ నాయకులకు ఏమాత్రం సరికాదన్నారు. ఏపీలో అమలు చేస్తున్న పథకాలను తెలంగాణ మేనిఫెస్టోలో ప్రకటించారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో చేసిన అభివృద్ధి పనులపై మాట్లాడాలని సూచించారు. తెలంగాణ రోడ్లు, ఏపీ రోడ్లను చూడాలని, అలాగే ఏపీలో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని కేసీఆర్ ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ఆశీర్వాద సభలలో అన్నారు. అంతకుముందు హరీశ్ రావు.. హైదరాబాద్‌ను, అమరావతిని పోలుస్తూ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి తీవ్రంగా స్పందించారు.

### టీడీపీ నేత బుద్దా వెంకన్నకు

# సీఐడీ నోటీసులు

తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుకు రిమాండ్ విధించిన న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో సీఐడీ వేగం పెంచింది. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు కార్యాచరణకు ఉపక్రమించింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో ఉన్న టీడీపీ నేత బుద్దా వెంకన్నకు సీఐడీ శుక్రవారం నోటీసులు ఇచ్చింది. బుద్దా వెంకన్న, టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో సహా 23 మంది సోషల్ మీడియాలో న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్టుగా గుర్తించిన సీఐడీ వారందరినీ విచారించాలని నిర్ణయించింది.బుచ్చయ్య చౌదరికి కూడా ఒకట్రెండురోజుల్లో నోటీసులు జారీ చేయనుంది. నిందితులతో పాటు ఫేస్‌బుక్, ట్విట్టర్(ఎక్స్), గూగుల్ సంస్థలకు నోటీసులు జారీ చేసి విచారిస్తామని హైకోర్టుకు తెలిపింది.

# 49జనం నాడి తెలియక కన్ఫ్యూజన్‌లో ఏపీ పార్టీలు!



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఐదు నెలలు సమయం ఉండగానే రాజకీయ వేడి ఊపందుకుంది. అన్ని పార్టీలు ఎవరికి వారు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. ఆయా పార్టీల అధ్యక్షులు కీలక నిర్నయాలు తీసుకుంటూ నాయకులకు, కేడర్ కు దిశా నిర్దేశం చేస్తున్నారు. సెప్టెంబర్ 9 వ తేదీన అరెస్టు అయ్యే నాటి వరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పలు కార్యక్రమాలతో జనం బాట పట్టారు. ఇక ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా యువగళం పేరుతో ప్రజల్లోనే ఉండేవారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా వారాహి విజయయాత్రలతో గత జూన్ నుంచి ప్రజల్లోకి వెళ్తున్నారు. అటు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ నేతలను ఏడాదిన్నర ముందు నుంచే ప్రజల్లో ఉండేలా కార్యక్రమాలు రూపొందించుకుని ముందుకు వెళ్తోంది. ఎన్నికలు ఏ సమయంలో జరిగినా తాము సిద్దమే అంటూ అన్ని పార్టీలు ఎన్నికల సమరోత్సాహాన్ని ప్రదర్శించాయి. ప్రజలు తమ వైపే ఉన్నారని అధికార, విపక్షాలు ఎవరి వాదన వారు చెప్తుంటే అసలు ప్రజలు ఎవరికి పట్టం కడతారనే దానిపై ఇంకా పూర్తి స్పష్టత రావడం లేదు. ఎవరి సర్వేలు వారు చేయించుకుంటున్నారు. ప్రయివేట్ సంస్థల ద్వారా,పార్టీలోని వ్యక్తుల ద్వారా కూడా అన్ని పార్టీలు క్షేత్ర స్థాయి పరిస్థితులపై నివేదికలు తెప్పించుకుంటున్నాయి. ఇక అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కూడా అన్ని పార్టీలు అభ్యర్థుల గురించి అభిప్రాయాలు ఇప్పటికే సేకరించాయి. ఇలా ఎన్నికలకు పూర్తి సన్నద్ధమవుతూ గెలుపుపై లెక్కలు వేసుకుంటున్నారు. ఆయా పార్టీల సభలకు జనం భారీగా తరలివస్తుండటంతో ఎవరికి వారే తమ గెలుపు ఖాయమంటూ ధీమా వ్యక్తంచేస్తున్నారు. దీంతో ఇప్పుడు సభలకు జనాలు భారీగా వస్తే గెలిచేసినట్లేనా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలయ్యింది. ఏపీలో రాజకీయ సభలకు వెల్లువెత్తుతున్న జనం రాష్ట్రంలో ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా అన్ని పార్టీల సభలకు జనం భారీగా తరలివస్తున్నారు. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల సభలకూ అనూహ్య స్పందన వస్తుంది. జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ వారాహి విజయయాత్రలకు భారీ స్థాయిలో జనం వస్తున్నారు. పార్టీ కార్యకర్తలతో పాటు సాధారణ జనం కూడా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారంటూ జనసేన నాయకులు చెప్పుకొస్తున్నారు. పవన్ కళ్యాణ్ పట్ల, జనసేన పట్ల ప్రజల్లో ఆదరణ బాగా పెరిగిందన డానికి ఇది సంకేతమని ధీమా వ్యక్తంచేస్తున్నారు. దీంతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తమ విజయావకాశాలను లెక్కలు వేసుకుంటున్నారు. ఇక తెలుగుదేశం పార్టీ కూడా చంద్రబాబు అరెస్ట్ కు ముందు, చంద్రబాబు విడుదల సమయంలో వచ్చిన జన స్పందనతో కొత్త అంచనాలు వేసుకుంటుంది. చంద్రబాబు అరెస్ట్ కు ముందు జరిగిన రోడ్ షోలు,బహిరంగ సభలకు భారీగా జనం తరలివచ్చేవారు...ప్రజల్లో ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతతోనే జనం భారీగా తరలివస్తున్నారని...ఇది టీడీపీ విజయానికి సంకేతం అంటూ చెప్పుకొచ్చారు. మరోవైపు చంద్రబాబు రాజమండ్రి జైలు నుంచి విడుదలై విజయవాడకు తిరిగి వచ్చే సమయంలో జాతీయరహదారిలో చాలాచోట్ల అర్ధరాత్రి సమయంలో కూడా ప్రజలు వేచిఉండటాన్ని మరింత అనుకూలంగా మలుచుకుంది తెలుగుదేశం పార్టీ. చంద్రబాబు నాయుడి అరెస్టుతో ప్రజల్లో సానుభూతి బాగా పెరిగిందని, దీని ప్రభావం వచ్చే ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఇక వైఎస్సార్ సీపీ కూడా ఇదే ఫార్ములాను తనకూ వర్తించుకుని.. విజయంపై ధీమా వ్యక్తంచేస్తోంది. సామాజిక సాధికార బస్సు యాత్రలతో ఒక్కో నియోజకవర్గంలో జరుగుతున్న బహిరంగ సభలకు జనం పోటెత్తుతున్నారని, కేవలం బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలే పాల్గొంటున్నప్పటికీ ఇంత పెద్ద ఎత్తున జనం తరలిరావడం వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తుందనటానికి సంకేతాలని ఆ పార్టీ నేతలు చెప్పుకొంటున్నారు. ఇలా మూడు ప్రధాన పార్టీలు ఎలాంటి కార్యక్రమం నిర్వహించినా పెద్ద ఎత్తున జనం వస్తుండటంతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి వస్తుంది. మొత్తానికి రాజకీయ పార్టీలను జనం పూర్తిగా కన్ఫ్యూజన్‌లోకి నెట్టేస్తున్నారు.

జనాన్ని చూసి కొత్త లెక్కలు వేసుకుంటున్న పార్టీలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన...ఇలా ఏ పార్టీ అయినా సభలు,సమావేశాలు నిర్వహించుకునేటప్పుడు భారీగా కేడర్ తో పాటు జనం కూడా హాజరయ్యేలా చూసుకుంటుంది. జనం హాజరును బట్టి అక్కడ స్థానికంగా ఉన్న బలాబలాలను బేరీజు వేసుకుంటాయి పార్టీలు. ఓ రకంగా సభలకు వచ్చే జనం సంఖ్య.. ఆ పార్టీ లీడర్స్, క్యాడర్స్‌లో నైతిక బలాన్ని పెంచుతుంది. అందుకే ఏ బహిరంగ సభ జరిగినా జనసమీకరణకు రాజకీయ పార్టీలు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తాయి. ఇలా జనసమీకరణలో కొంతమంది స్వచ్ఛందంగా వస్తే మరికొంతమందిని ఏదోవిధంగా తరలించేందుకు స్థానిక నేతలు చర్యలు తీసుకుంటారు. అయితే నిజంగా ఆయా పార్టీల మీద అభిమానం ఉన్న జనాలు మాత్రం ఇతర పార్టీల కార్యక్రమాలకు దూరంగా ఉంటారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని పార్టీల సభలకు, ఇతర కార్యక్రమాలకు పెద్ద ఎత్తున జనం వస్తుండటంతో.. జనం నాడి పట్టుకోలేక పార్టీలు కన్ఫ్యూజ్ అవుతున్నాయట. క్షేత్రస్థాయిలో ఏ పార్టీకి ఎంత బలం ఉందో తెలుసుకోలేని పరిస్థితి కూడా వస్తుందట. దీంతో ఒకటికి రెండుసార్లు స్థానిక పరిస్థితులు, బలాబలాలపై నివేదికలు తెచ్చుకునే పనిలో పడ్డాయట పార్టీలు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఎన్నికల్లో ఓటరు నాడి ఎటువైపు ఉంటుందనేది కూడా ఊహించలేని పరిస్థితి ఏర్పడింది.





# ఆంధ్రప్రదేశ్


## ప్రభుత్వ ఆసుపత్రి పిల్లల మరణాల పై కలెక్టర్ ఆగ్రహం



తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో : నవంబరు 4:ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాతి శిశువు, తల్లి,పిల్లల మరణాలపై శాఖాపరమైన దర్యాప్తు సంఘటన పూర్వాపరాలపై సీనియర్ వైద్యాధికారితో విచారణ–జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశం ఏలూరులోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శనివారం సంభవించిన నవజాతి శిశువు మరణం, తల్లి, కవల పిల్లల మరణాలపై శాఖాపరమైన దర్యాప్తుకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శనివారం సంభవించిన నవజాతి శిశువు మరణం, తల్లి, కవల పిల్లల మరణాలపై జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. బి. పాల్ సతీష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శశిధర్ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన నవజాతి శిశువు మరణం, తల్లి, కవల పిల్లల మరణాల సంఘటన పూర్వాపరాలపై సమగ్ర విచారణకు సీనియర్ వైద్యాధికారితో విచారణ నిర్వహిస్తామన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శశిధర్ ఈ సంఘనలకు సంబంధించి వివరాలను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు తెలియజేస్తూ, 29 సంవత్సరాల వయస్సు గల ఎన్ . అలేఖ్య నవంబర్,2వ తేదీన ఆసుపత్రిలో ప్రసవానికి అడ్మిట్ అయ్యారని, ఆమె రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పరిశీలించి, 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రసవానికి ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. CTG మిషన్ ద్వారా శిశువు గుండె వేగాన్ని పర్యవేక్షణలో ఉంచి సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించడం జరిగిందన్నారు. ఔట్లెట్ ఫోర్ సెప్స్ ద్వారా వైద్యులు సాధారణ ప్రసవానికి ప్రయత్నించారని, కానీ సఫలం కాకపోవడంతో ఆపరేషన్ కోసం ప్రారంభించగా, అనంతరం శిశువు తలా ప్రసవానికి సిద్ధంగా ఉండడంతో సాధారణ ప్రసవం జరిగిందన్నారు. శిశువు శ్వాసకు ఇబ్బందితో ఆరోగ్యం కుంటుపడినట్లు ఎస్. ఎన్ .సి.యూ. మెడికల్ ఆఫీసర్ మరియు స్టాఫ్ నర్స్ గుర్తించి వెంటనే చిన్నపిల్లల వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఎస్. ఎన్ .సి.యూ. విభాగంలో వెంటిలేషన్ లో చికిత్స అందించడం జరిగిందని, మరింత మెరుగైన చికిత్సకు ఎన్ .ఐ.. సి. యు. తరలించేందుకు సిఫారసు చేశామని, కానీ శిశువు బంధువులు శనివారం ఉదయం 5. 15 ని.లకు ఆశ్రమ ఆసుపత్రికి తీసుకువెళతామని తీసుకువెళ్లారని, ఆశ్రమ ఆసుపత్రికి తరలిస్తుండగా చిన్నారి మృతి చెందిందని, చికిత్స అందించడంలో వైద్యులు, సిబ్బంది సేవలలో ఎటువంటి లోపం లేదని తెలియజేసారు. తల్లి,బిడ్డలా మరణంలకు సంబంధించి వివరణ ఇస్తూ ఏలూరుకు చెందిన 33 వారాల గర్భిణీ శ్రీమతి తిరుమల దేవిని ఈనెల 4వ తేదీ శనివారం తెల్లవారుఝామున 1. 10 ని.లకు అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తీసుకువచ్చారని, ఆమెకు నాడి బలహీనంగా ఉండి, శ్వాస 40 శాతంగా ఉందని, గర్భ శిశువుల గుండె చప్పుడు లేదని గుర్తించడం జరిగిందన్నారు. ఆమెను తీసుకురావడానికి 30 ని.ల ముందు ఫిట్స్ వచ్చాయని , ఆమె బంధువులు తెలియజేసారని, ఆమెకు వెంటనే చికిత్స అందించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో అడ్మిట్ అయిన తరువాత ఆమెకు మరియొక సారి ఫిట్స్ రావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారన్నారు. ఆమెకు అత్యవసర చికిత్స అందించామని, పరిస్థితి విషమించడంతో సి. పి .ఆర్. కూడా చేశామన్నారు. అయినను ఆమె పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదని, తదుపరి ఆమె మరణించిందని ధ్రువీకరించడం జరిగిందన్నారు. శ్రీమతి తిరుమల దేవికి చికిత్స అందించడంలో వైద్యులు, సిబ్బంది సేవలలో ఎటువంటి లోపం లేదని డా. శశిధర్ పేర్కొన్నారు.

## చంద్రబాబు నివాసానికి వచ్చిన పవన్ కల్యాణ్

లంగాణ వీణ , ఏపీ బ్యూరో : టీడీపీ అధినేత చంద్రబాబు హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. నిన్న ఉదయం నగరంలోని ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి వెళ్లి కంటి పరీక్షలు చేయించుకుని వచ్చారు. చంద్రబాబు మంగళవారం నాడు కంటికి సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, చంద్రబాబును జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పరామర్శించారు. పవన్ కల్యాణ్ జూబ్లీహిల్స్ రోడ్ నెం.65లోని చంద్రబాబు నివాసానికి వచ్చారు. పవన్ వెంట జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పవన్... చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి ఆరోగ్యం సంతరించుకోవాలని ఆకాంక్షించారు.



# సామాజిక విప్లవానికి నాంది





తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో : నవంబర్ 4:రాష్ట్రంలో సామాజిక విప్లవానికి తెరతీసిన నాయకుడు సీఎం జగన్ – మంత్రి మేరుగు నాగార్జున అన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఏకం కావాలి – మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్చంద్రబాబు నిత్యం అబద్దాలు చెప్పి ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు పొందుతాడు – మంత్రి ఆదిమూలపు సురేష్ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్రకు అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం 2:45 గంటలకు సంగడి గుంట వైఎస్సార్ విగ్రహం నుంచి బీఆర్ స్టేడియం మీదుగా తొలుత బస్సు యాత్ర కొనసాగింది. అనంతరం మాయాబజార్ మెయిన్ రోడుపై బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు పాల్గొని ప్రసంగించారు. గుంటూరు, కృష్ణా జిల్లా రీజనల్ కోఆర్డినేటర్లు ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, ఏసురత్నం, పోతుల సునీత, జంగా కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

**సామాజిక విప్లవానికి తెరతీసిన నాయకుడు సీఎం జగన్ - మంత్రి మేరుగు నాగార్జున**

భారతదేశంలో సామాజిక విప్లవానికి తెరతీసిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అని మంత్రి మేరుగు నాగార్జున పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో వెలివేతలు, అవమానాలు, మోసాలను చూశామని, కానీ నేడు సీఎం సంక్షేమ పాలన మాత్రమే ప్రజలు చూస్తున్నారన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ అనే భేదాలు లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. పేద కులాల కోసం కష్టపడుతున్న నాయకుడు సీఎం జగన్ అని మంత్రి నాగార్జున తెలిపారు. బడుగు బలహీన వర్గాలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, రానున్న రోజుల్లో సీఎం జగన్‌కు మద్దతుగా ఆయా వర్గాలు నిలబడాలని మంత్రి అన్నారు.

**పేదరికం తొలగించేందుకు సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. - ఎంపీ మోపిదేవి వెంకటరమణరావు**

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో ఇంకా పేదరికం అదేవిధంగా ఉందని, ఈ పేదరికం నిర్మూలనకు సీఎం జగన్ కంకణం కట్టుకున్నారని మంత్రి మోపిదేవి వెంకట రమణ తెలిపారు. గతంలో పేదరికం నిర్మూలన నాయకులకు నినాదంగా ఉండేదని కానీ సీఎం జగన్ దాన్ని తన విధానంగా మార్చుకున్నారన్నారని ఎంపీ మోపిదేవి పేర్కొన్నారు. రాజ్యసభ సీట్లను గతంలో అమ్ముకునేవారని, కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తించిన సీఎం జగన్ వారిని రాజ్యసభకు పంపారన్నారు. జనరల్ కేటగిరీలో కూడా బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు పదవులు ఇచ్చారన్నారు. ఇక హైదరాబాద్‌లో ఉండే చంద్రబాబు, లోకేష్‌లు ఇక్కడికి వచ్చి సీఎం జగన్‌ను విమర్శిస్తున్నారని, వారి మోసాలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడుతారని ఎంపీ మోపిదేవి పేర్కొన్నారు.

**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఏకం కావాలి... - మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్**

చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు బీసీల తోకలు కత్తిరిస్తా అన్నాడని, ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అని అన్నారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాధికారం ఇచ్చిన నాయకుడు సీఎం జగన్ అని ఆయన కొనియాడారు. చంద్రబాబు అన్ని కులాలను అవమానించాని, అదే సీఎం జగన్ అన్ని వర్గాలకు సంక్షేమం అందించారని మంత్రి వేణుగోపాల్ అన్నారు. నిజాలు మాట్లాడే జగన్ ముందు చంద్రబాబు ఆటలు సాగవని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఏకం కావాలని ఐక్యంగా సీఎం జగన్‌కు మద్దతు ఇవ్వాలని మంత్రి చెల్లుబోయిన కోరారు..

**రాజకీయంగా, ఆర్థికంగా బడుగు బలహీన వర్గాలకు న్యాయం.. - మంత్రి ఆదిమూలపు సురేష్**

సీఎం జగన్ నాయకత్వంలో ఎంతో మంది మైనార్టీ నాయకులకు సముచిత స్థానం కల్పించారని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. మాటలతో కాకుండా చేతలతో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం అందించిన నాయకుడు సీఎం జగన్ అని మంత్రి సురేష్ పేర్కొన్నారు. మరి గతంలో చంద్రబాబు హయాంలో కూడా ఇదే బడ్జెట్ ఉందని, కానీ ఇదేవిధంగా సంక్షేమాన్ని ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. ఇవాళ దాదాపు రూ.2.31 లక్షల కోట్లను డీబీటీ ద్వారా బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమం రూపంలో సీఎం జగన్ అందించారన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రావాల్సిన ఫలాలను సీఎం జగన్ అందజేశారని మంత్రి సురేష్ పేర్కొన్నారు. చంద్రబాబు నిత్యం అబద్దాలు చెబుతారని వాటిని నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన నాయకుడు సీఎం జగన్ అని, మనకు మన కుటుంబానికి మంచి జరిగిందా లేదా అన్నది ఆలోచించుకోవాలని మంచి జరిగితే సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని మంత్రి సురేష్ పేర్కొన్నారు.

**సీఎం జగన్ ఆశయం చాలా గొప్పది.. - ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా షేక్**

దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ.. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా షేక్ అన్నారు. సీఎం జగన్ ఆశయం చాలా గొప్పదని ఆయన అన్నారు. పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ముస్తఫా పేర్కొన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా ఎన్నో పథకాలు తీసుకొచ్చారని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరోసారి ఎమ్మెల్యేగా తన కుమార్తె నూరి ఫాతిమాను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.

**చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ నాన్ లోకల్స్.. - ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్**

బస్సు యాత్రకు స్పందన ఎంతో బాగుందని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తెలిపారు. సీఎం జగన్ నాయకత్వంలో పేదల జీవితాలు మారతాయని ఎమ్మెల్యే అన్నారు. ఏసీల్లో ఉండే, హైదరాబాద్‌లో ఉండే చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ కు ఇక్కడి ప్రజల ఇబ్బందులు తెలియవని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ పేదల పార్టీ అని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ స్పష్టం చేశారు.

# చదువు పేదవాడి తలరాతమార్చే అస్త్రం

**చింతలపూడిలో రూ. 13 కోట్లతో నిర్మించిన డా బి.ఆర్.అంబేద్కర్ గురుకుల (బాలురు) పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డా. మేరుగు నాగార్జున...**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్...**



సంక్షేమ పథకాలు అమల్లో దాదాపు 76 శాతం ఎస్సీ, ఎస్టీ, బి.సి. , మైనారిటీ వర్గాలకు అమలు చేస్తున్నాం.. తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో : నవంబర్ 4: చింతలపూడి/ఏలూరు, నవంబర్, 4: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో సుమారు 76 శాతం ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ వర్గాలకు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డా. మేరుగు నాగార్జున అన్నారు. శనివారం చింతలపూడిలో సూమారు రూ. 13 కోట్లతో నిర్మించిన డా బి.ఆర్.అంబేద్కర్ గురుకుల (బాలురు) పాఠశాల నూతన భవనాన్ని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ లతో కలిసి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డా. మేరుగు నాగార్జున ప్రారంభించారు. అనంతరం డా. బి.ఆర్. అంభేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డా. మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బి.సి. , మైనారిటీ వర్గాల ఇంటితలుపు తట్టి మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల కింద 2 లక్షల 35 వేల కోట్ల రూపాయలు అన్ని వర్గాల సంక్షేమానికి విడుదల చేస్తే అందులో ఎస్సీ, ఎస్టీ, బి.సి. , మైనారిటీ వర్గాలకు లక్షా 67 వేల కోట్ల రూపాయలు అందించామన్నారు. జగనన్న ప్రభుత్వంలో సామాజిక న్యాయం సాధ్యమైయిందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో డా. బి.ఆర్. అంభేద్కర్ ఆశయాలు విరాజిల్లుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిక్షణం పేదవారి సంక్షేమం కోసం పరితపిస్తూ ప్రభుత్వం వారికి అమలు చేస్తున్న పథకాలు వారికి అందుతున్నాయో లేదో అనేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిశీలించడం జరుగుతున్నదన్నారు. కొత్త చదువులతోనే పేదల తలరాతలు మారుతాయని బావించే ముఖ్యమంత్రి పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ గత నాలుగేళ్లలో ప్రతిఅడుగు ఆదిశగానే వేస్తున్నారన్నారు. తల్లులను ప్రోత్సహించి పిల్లలను బడులకు వెళ్లేలా ప్రోత్సహించేలా అమ్మఒడి పథకం నుండి మొదలు పెడితే విద్యా దీవెన, వసతి దీవెన, పౌష్టికాహారం అందించే వరకు ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత అందిస్తున్నదన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు మరింత విస్తృతం చేసి 3 వేలకు పైగా రోగాలకు వైద్య సేవలను జతచేయడం జరిగిందన్నారు. ఎస్సీ స్మశాన వాటికలకు కావల్సిన స్థలం అందించేందుకు ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యనిస్తున్నదన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న ఈ గురుకుల పాఠశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దళిత విద్యార్థులు, తల్లిదండ్రుల తపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు. అదే విధంగా త్వరలోనే చింతలపూడి 100 పడకల ఆసుపత్రి కూడా నిర్మాణం పూర్తికావస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో తపిస్తున్నారని ఆమేరకు సంక్షేమ కార్యక్రమాల అమలుకుప్రత్యేక వార్షిక క్యాలండరును అమలు చేస్తున్నారన్నారు.
కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్ కో–ఆర్డినేటర్ యన్. సంజీవరావు, ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, తహశీల్దారు కృష్ణజ్యోతి, యంపిడిఓ మురళీ కృష్ణ, లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, లేబర్ వెల్ఫేర్ వైస్ చైర్మన్ దయాల నవీన్, ఎపి క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ పందు జగదీష్, మాజీ ఎఎంసి చైర్మన్ సాయిబాబా, స్థానిక సర్పంచ్ యువరాజ్, అలుగు ఆనందశేఖర్, గిరిబాబు గౌడ్, కోటగిరి సురేష్, సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాష్, చింతలపూడి నియోజకవర్గంలోని పలు మండలాల జెడ్పిటిసిలు, యంపిపిలు, పలువురు స్థానిక వైఎస్,ఆర్ సిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్‌కు ప్రశంసల జల్లు...

తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో : నవంబర్ 4:అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి, చొరవను అభినందించిన రాష్ట్ర మంత్రి మేరుగు నాగార్జున, ఎమ్మెల్యే ఉన్నమట్లఎలీజా...ఏలూరు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పనితీరుపై రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డా. మేరుగు నాగార్జున, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రసంశల జల్లు కురిపించారు. శనివారం చింతలపూడిలో డా బి.ఆర్.అంబేద్కర్ గురుకుల (బాలురు) పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభ కార్యక్రమంలో పాన్న రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డా. మేరుగు నాగార్జున మాట్లాడుతూ గురుకుల పాఠశాల పూర్తిచేయ డానికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తమకు నాలుగు సార్లు ఫోన్ చేయడం జరిగిందని, ఈ భవవ నిర్మాణానికి కలెక్టర్ ప్రత్యేకమైన చొరవ చూపించడం వల్ల భవనం నిర్మాణం పూర్తిచేసుకొని ప్రారంభించుకోవడం జరిగిందనితెలిపారు. ఇటువంటి సమర్ధవంతమైన కార్యదీక్షాపరుడైన కలెక్టర్ ఏలూరు జిల్లాకు రావడం ఏలూరు ప్రజల అదృష్టమని కలెక్టర్ ద్వారా జిల్లాకు మరిన్ని సేవలు వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచేందుకు వారు తీసుకుంటున్న ప్రత్యేకమైన చొరవను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ గురుకుల పాఠశాల నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తిచేయించడంలోజిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చొరవ ప్రసంశనీయమన్నారు. తన సొంతఇంటి నిర్మాణ పనిలాగా భావించి గురుకుల పాఠశాలపనులు వేగవంతంచేసే విషయంపై పలుమార్లు నిర్మాణ పనులను పరిశీలించి గుత్తేదారులతో పనులను పూర్తిచేయించారన్నారు. దాంతో దశాబ్దాల కాలంనాటి ఈకల సాకారమైయిందన్నారు. అదే విధంగా ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయించి ఈ భవన నిర్మాణం పూర్తికావడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సహకారం మరువలేనిదని ఇందుకు గురుకుల పాఠశాలలో చదువుతున్న దళిత విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రుల తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.



# ఖైదీలకు లీగల్ ఎయిడ్ సిస్టమ్



తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో : ఏలూరు/ నవంబర్ 4రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి .పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.కె.వి బులికృష్ణ ఏలూరు జిల్లా కరాగారం సందర్శించడం జరిగింది. కరాగారములోని ఖైదీలకు అందించే సౌకర్యాలు పై వివరణ అడిగి తెలుసుకున్నారు అలాగే పరిసరాల శుభ్రత, మంచినీటి సౌకర్యాలు, ఆహార పదార్థాల నాణ్యత మరియు వైద్య సదుపాయాల పైన అలాగే ఖైదీలకు అందుతున్న న్యాయ సహాయం పైన వివరణ అడిగి తెలుసుకున్నారు అవసరమైన ఖైదీలకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని అలాగే అర్హులైన ఖైదీలకు షరతులపై బెయిలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ఖైదీల యొక్క కుటుంబ సభ్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల పొందటంలో అవసరమైన న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలియజేశారు. అలాగే శనివారం జిల్లా కోర్టు ప్రాంగణము నందు ఆయుష్ విభాగం వారి ఆధ్వర్యంలో ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని న్యాయవాదులు సిబ్బంది యొక్క ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం నిర్వహిం చామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు, జిల్లా జైలర్ వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.






# మోదీపై పీహెచ్‌డీ.. ముస్లిం మహిళకు డాక్టరేట్



తెలంగాణ వీణ , జాతీయం : భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ నేతలలో ప్రముఖునిగా గుర్తింపు పొందారు. మోదీని ఆదర్శంగా తీసుకునేవారు మన దేశాలో చాలామంది ఉన్నారు. వారణాసికి చెందిన నజ్మా పర్వీన్ ప్రధాని మోదీపై డాక్టరల్ స్టడీస్ పూర్తి చేశారు. ప్రధాని మోదీపై పీహెచ్‌డీ పూర్తి చేసిన తొలి ముస్లిం మహిళగా నజ్మా పర్వీన్ నిలిచారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితానికి నజ్మా ప్రభావితురాలయ్యారు.నజ్మా మీడియాతో మాట్లాడుతూ పొలిటికల్ సైన్స్ సబ్జెక్ట్ కింద 'నరేంద్ర మోదీ రాజకీయ నాయకత్వం – ఒక విశ్లేషణాత్మక అధ్యయనం' పేరిట 2014లో దీనిని ప్రారంభించానని, 2023 నవంబరు ఒకటి నాటికి ఇది పూర్తయిందని తెలిపారు. కాశీ హిందూ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ సంజయ్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలో ఈ పరిశోధన పని పూర్తయిందన్నారు.తన పరిశోధనలో ప్రధానంగా ఐదు అధ్యాయాలు ఉన్నాయన్నారు. అవి అధికారం నుండి విముక్తి, కాంగ్రెస్ వంశ పాలన, ప్రధాని మోదీ రాజకీయ జీవితం, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన పనితీరు, ప్రతిపక్షాల ఆరోపణలు–విమర్శల కాలం, ప్రజలు–మీడియా మద్దతు అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితం తనను అమితంగా ఆకట్టుకున్నదని, దేశానికి జీవితాన్ని అంకితం చేసిన రాజకీయ నేతగా మోదీ కనిపించారని ఆమె తెలిపారు.

# ఢిల్లీ సహా ఉత్తర భారతంలోనూ భారీగా భూప్రకంపనలు



తెలంగాణ వీణ , జాతీయం : నేపాల్‌లో 6.4 తీవ్రతతో శుక్రవారం రాత్రి సంభవించిన భూకంపం.. అక్కడ పదుల సంఖ్యలో ప్రాణాల్ని బలిగొంది. అయితే ఈ భూకంప తీవ్రతకు ఉత్తర భారతం వణికిపోయింది.నేపాల్‌లో భూకంప నమోదు ప్రాంతానికి 500 కి.మీపైగా దూరంలో ఉన్న ఉత్తర భారత దేశంలోనూ ఈ ప్రభావం కనిపించింది. ఢిల్లీతో పాటు యూపీ, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. సుమారు 20 సెకన్ల పాటు భారీగానే భూమి కంపించినట్లు అధికారులు చెబుతున్నారు.ఢిల్లీ ఎన్సీఆర్ రీజియన్‌తో పాటు యూపీ ప్రయాగ్‌రాజ్, ఫరీదాబాద్, గురుగ్రామ్, భాగ్‌పట్, వారాణాసి, సుల్తాన్‌పూర్, కుషీనగర్, గోరఖ్‌పూర్, మీర్జాపూర్‌లోనూ ప్రకంపనలు సంభవించాయి. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక రోడ్లపై పరుగులు పెట్టారు. దీనికి సంబంధించి పలువురు సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టంపై అధికారులు ఇంకా స్పష్టమైన ప్రకటన చేయలేదు.

# టాయ్‌ట్రైన్ పునఃప్రారంభం



తెలంగాణ వీణ , జాతీయం : వర్షాకాలం నేపథ్యంలో సుమారు నాలుగు నెలలుగా నిలిచిపోయిన మాథేరన్ టాయ్‌ట్రైన్ (మినీ రైలు) సేవలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు నేరుల్–మాథేరాన్‌ల మధ్య అప్, డౌన్ రెండేసి చొప్పున.. మొత్తం నాలుగు సర్వీసులు నడపనున్నారు. మరోవైపు మార్పులు చేసిన సమయాలనుసారం అమన్ లాడ్జీ–మాథేరాన్‌ల మధ్య అప్, డౌన్ మార్గాల్లో ఆరు చొప్పున మొత్తం 12 సర్వీసులు, శని, ఆదివారాల్లో అదనంగా రెండేసి చొప్పున ప్రత్యేక టాయ్ రైళ్లను నడపనున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం వర్షా కాలం ప్రారంభం కాగానే టాయ్ ట్రైన్ సేవలు నిలిపివేస్తారు. ఆ తరువాత మళ్లీ అక్టోబరు 15వ తేదీ నుంచి సర్వీసులు పునఃప్రారంభిస్తారు. కానీ ఈ సంవత్సరం కాస్త ఆలస్యంగా పునఃప్రారంభిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక ప్రాంతంలో ఒకటైన మాథేరాన్‌ను సందర్శించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. రైలులో కొండల మధ్య నుంచి ప్రయాణిస్తూ.. జలపాతాలు, పచ్చదనాన్ని చూసేందుకు ఇష్టపడతారు. నేరుల్ నుంచి 21 కి.మీ. దూరంలో కొండపై ఉన్న మాథేరాన్ చేరుకోవాలంటే రోడ్డు మార్గం కంటే మినీ రైలులో వెళ్లే ఆనందమే బాగుంటుందని పర్యాటకులు ఈ రైలు మార్గాన్ని ఎంచుకుంటుంటారు. రెలు మార్గం దాదాపు 90 శాతం కొండ అంచుల మీదుగా ఉంటుంది. అయితే వర్షాకాలంలో రైల్వే ట్రాక్ కిందున్న మట్టి కొట్టుకుపోవడం, కొండ చరియలు విరిగిపడడం, వంతెనలు కూలిపోయే ప్రమాదం ఉంటుంది. దీంతో ప్రయాణికుల భద్రతా దృష్ట్యా వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి పూర్తయ్యేంత వరకు రైలు సేవలు పూర్తిగా నిలిపివేస్తారు. ఈ సమయంలో పర్యాటకులు రోడ్డు మార్గం మీదుగా మాథేరాన్ చేరుకోవల్సిందే. ఇప్పుడు టాయ్ ట్రైన్ సేవలు ప్రారంభమవుతుండటంతో పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కాలుష్యం కోరల్లో ఢిల్లీ



తెలంగాణ వీణ , జాతీయం : దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. శుక్రవారం ఉదయం 'తీవ్రమైన ప్లస్' కేటగిరీకి చేరిందని అధికారులు వర్గాలు వెల్లడించాయి. మితిమీరిన కాలుష్యంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. నగరాన్ని పొగ మంచు కమ్మేసింది. కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గురువారం ఉదయం ఢిల్లీలో 346గా ఉన్న వాయు నాణ్యత సూచి(ఏక్యూఐ) సాయంత్రం కల్లా 418కు చేరిందని కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. శుక్రవారం ఉదయం ఏకంగా 450గా నమోదైందని తెలియజేసింది. లోధీ రోడ్, జహంగీర్‌పురి, ఆర్కే పురం, ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టులో వాయు నాణ్యత సూచి 438, 491, 486, 473గా ఉన్నట్లు పేర్కొంది. నగరాన్ని పొగ మంచు కమ్మేసిన డ్రోన్ దృశ్యాలను వార్తా సంస్థ ఏఎన్ఐ ట్విట్టర్‌లో పోస్టు చేసింది. కాలుష్య తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఢిల్లీలో పలు ఆంక్షలు అమలు చేస్తున్నారు. నిర్మాణ పనులపై ఆంక్షలు విధించారు. లైట్ కమర్షియల్ వాహనాలు, డీజిల్ ట్రక్కుల రాకపోకలను నిషేధించారు. భవన నిర్మాణ పనులను, కూల్చివేతలను నిషేధిస్తున్నట్లు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ ప్రకటించారు.

# కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ మోదీ




తెలంగాణ వీణ , జాతీయం : కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రచారానికి నిధుల కోసం అక్రమ బెట్టింగ్ నిర్వాహకుల నుండి హవాలా డబ్బును ఉపయోగిస్తోందని ప్రధాని మోదీ శనివారం ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా దుర్గ్ లో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌కు సంబంధించిన బెట్టింగ్ యాప్ ఆరోపణల మధ్య ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల ప్రచారానికి నిధులు సమకూర్చేందుకు అక్రమ బెట్టింగ్ నిర్వాహకులు తీసుకొచ్చిన హవాలా డబ్బును కాంగ్రెస్ ఉపయోగించుకుంటోందని అన్నారు. మహాదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు బఘేల్‌కు రూ. 508 కోట్లు చెల్లించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం ఆరోపించడంతో రాష్ట్రంలో పెనుదుమారం రేగింది.మోదీ మాట్లాడుతూ.. "మేం చెప్పినట్టు చేయడమే భారతీయ జనతా పార్టీ ట్రాక్ రికార్డ్. ఛత్తీస్‌గఢ్‌ను బీజేపీ ఏర్పాటు చేసింది. బాధ్యతతో మరింత అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దేందు కు సిద్ధంగా ఉన్నాం. కానీ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి చేయడం సాధ్యం కాదు. అవినీతి ద్వారా ఖజానాను నింపుకోవడమే కాంగ్రెస్ పార్టీ పని. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మిమ్మల్ని దోచుకునే ఏ ఒక్క ఛాన్స్ ని వదలిపెట్టదు. వారు 'మహాదేవ్' పేరును కూడా వాడుకున్నారు. రెండు రోజుల క్రితం, రాయ్‌పూర్‌లో పెద్ద ఆపరేషన్ జరిగింది. భారీగా కరెన్సీ నోట్లు దొరికాయి. అవ న్నీ ఎవరికి వెళ్తున్నాయో ప్రజలందరికీ తెలుసు. దోచు కున్న డబ్బుతో కాంగ్రెస్ నేతలు ఇళ్లను నింపుకుంటున్నారు. దుబాయ్‌లో ఉన్నవారితో ముఖ్యమంత్రికి ఉన్న సంబంధాలను బయటపెట్టాలి. కాంగ్రెస్ మోదీని పగలు, రాత్రి దూషిస్తోంది. కానీ ముఖ్యమంత్రి ఇప్పుడు దేశంలోని దర్యాప్తు సంస్థలను కూడా దుర్భాషలాడడం మొదలుపెట్టారు. మోదీ దూషణలకు భయపడరని నేను ఛత్తీస్‌గఢ్ ప్రజలకు చెప్పాలనుకుంటున్నాను. అవినీతిపరులను ఎదుర్కోవడానికి మోదీని ప్రధానిని చేశారు. ఆ పనిలో ఉన్నాను. ఛత్తీస్‌గఢ్‌ను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రతి పైసా వారి నుంచి వాపస్ తీసుకుంటాం. ఛత్తీస్‌గఢ్‌లోని అవినీతి ప్రభుత్వం మీ ఆకాంక్షలను విచ్ఛిన్నం చేసింది. రాష్ట్రంలో బీజేపీ ప్రభు త్వం ఏర్పాటైన తర్వాత ఇలాంటి మోసాలపై కఠినంగా విచారణ జరిపి మిమ్మల్ని దోచుకున్న వారిని జైలుకు పంపిస్తాం" అని దుర్గ్‌లో ప్రధాని అన్నారు. రూ. 500 కోట్లకు పైగా కిక్‌బ్యాక్ అందుకున్నారనే ఆరోపణపై ఈరోజు తెల్లవారుజామున, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. భూపేష్ బఘేల్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. "సత్తా (పవర్) మే రహ్ కర్ సత్తా (బెట్టింగ్) కా ఖేల్ ఖేలా హై (అతను అధికారంలో ఉన్నప్పుడు బెట్టింగ్ గేమ్ ఆడాడు)" అని ఆమె ఆరోపించా రు. నవంబర్ 7, 17 తేదీల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తనను లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ ఉపయోగించుకుంటోందని ముఖ్యమంత్రి ఆరోపించారు.

# కర్ణాటకలో కుర్చీలాట!

తెలంగాణ వీణ , జాతీయం : కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు పెరుగుతోంది. ఎవరికి వారు వర్గాలుగా మారి సీఎం కుర్చీపై టార్గెట్ పెట్టారు. ఇందులో ముఖ్యంగా సిద్ధరామయ్య వర్గం, డీకే శివకుమార్ వర్గం పేర్లు కీలకంగా వినిపిస్తున్నాయి. ఈ సమయంలో గురువారం హోసపేట నగరంలో సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ రానున్న ఐదేళ్ల పాటు తానే సీఎంగా కొనసాగుతానని వ్యాఖ్యలు చేయడంతో డీకే శివకుమార్ వర్గం నోటిలో పచ్చి వెలక్కాయ పడ్డట్లయ్యింది. రెండున్నరేళ్ల తర్వాత అధికార మార్పిడితో తాను సీఎం అవుతానని ఆశలు పెట్టుకున్న డీకే శివకుమార్‌కు ఈ వ్యాఖ్యలు మింగుడు పడడం లేదు. ముఖ్యమంత్రిగా ఆరు నెలలు పూర్తి చేసుకున్న సిద్ధరామయ్య రానున్న ఐదేళ్లపాటు తానే సీఎంగా కొనసాగుతానని నర్మగర్భంగా వ్యాఖ్యలు చేయడంపై రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. సీఎం వ్యాఖ్యలపై అనుకూల, ప్రతికూల వ్యాఖ్యానాలను రాజకీయ విశ్లేషకులు చేస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఈ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెండున్నరేళ్ల తర్వాత తానే సీఎం అనే ఆశలతో ఉన్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాత్రం తాను కేవలం హైకమాండ్ మాట మాత్రమే వింటానని, ఎవరేమి చెప్పినా పట్టించుకోనని తెలిపారు. ఇదే సమయంలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమని బాహాటంగా వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ లోలోపల ఎవరి వర్గానికి వారు మద్దతు ప్రకటిస్తూ వస్తున్నారు.ఈ విషయంపై మంత్రి ప్రియాంక్ ఖర్గే శుక్రవారం మైసూరులో విలేకరులతో మాట్లాడుతూ సీఎం వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని, ఎవరిని కొనసాగించాలి, ఎవరికి అడ్డుకట్ట వేయాలనే విషయం తమ అధిష్టానం చూసుకుంటుందని తెలిపారు. మరో మంత్రి కేఎన్ రాజణ్ణ శుక్రవారం తుమకూరులో మాట్లాడుతూ మాజీ డీప్యూటీ సీఎం, హోం మంత్రి పరమేశ్వరకు కూడా సీఎం అయ్యే అర్హత ఉందని పేర్కొన్నారు.తుమకూరులో హోం మంత్రి పరమేశ్వర మాట్లాడుతూ సీఎం వ్యాఖ్యలపై తాను స్పందించబోనని చెప్పారు. అధికార పంపిణీ కేవలం సీఎం, డీసీఎం మధ్యజరిగిన చర్చ అని, అసలు ఢిల్లీలో ఎలాంటి ఒప్పందం జరిగిందనే విషయంపై వారిద్దరికే స్పష్టమైన అవగాహన ఉందని, అలాంటప్పుడు ఇది సత్యం, ఇది అబద్ధమని తానే వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. అయితే రామనగర ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాత్రం డీసీఎం డీకే శివకుమార్‌కు మద్దతు పలికారు.

## ఇస్రో చైర్మెన్ కాకుండా శివన్ నన్ను అడ్డుకున్నారు: సోమనాథ్



తెలంగాణ వీణ , జాతీయం : తిరువనంతపురం: ఇస్రో మాజీ చీఫ్ కే శివన్ తన ప్రగతికి అడ్డువచ్చినట్లు ప్రస్తుతం చైర్మెన్ ఎస్ సోమనాథ్ పేర్కొన్నారు. ఇస్రో చైర్మెన్ కాకుండా నివారించేందుకు శివన్ యత్నాలు చేసినట్లు సోమనాథ్ వెల్లడించారు. తన ఆటో బయోగ్రఫీ 'నిలవు కుదిచ సింహంగల్'లో ఈ విష యాన్ని ఆయన రాసుకున్నారు. చంద్రయాన్–2 విఫ లం కావడానికి కారణాలను కూడా ఆయన ఆ బుక్‌లో వెల్లడించారు. అవసరమైన పరీక్షలు చేపట్టకుండానే తొందరపాటుతో ఆ మిషన్ చేపట్టారని సోమనాథ్ తెలిపారు. 2018లో ఇస్రో చైర్మెన్ పదవి నుంచి ఏఎస్ కిరణ్ కుమార్ రిటైర్ అయిన తర్వాత ఆ పోస్టు ఖాళీ అయ్యిందని, దాని కోసం శివన్‌తో పాటు తన పేరును కూడా షార్ట్‌లిస్టు చేసినట్లు సోమనాథ్ తెలిపారు. ఇస్రో చైర్మెన్‌గా శివన్ నియమితుడైనా.. విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్‌గా కొనసాగారని, అయితే ఆ పోస్టు తనకు ఇవ్వాలని పోరాడినా.. శివన్ తప్పుకోలేదన్నారు. కానీ ఆరునెలల వ్యవధి తర్వాత ఆ స్పేస్ సెంటర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ బీఎన్ సురేశ్ జోక్యంతో విక్రమ్ సారాబాయ్ డైరెక్టర్‌గా సోమనాథ్ బాధ్యతలు దక్కించుకున్నారు.ఇస్రో చైర్మెన్‌గా మూడేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత కూడా శివన్ తన పోస్టు ఎక్స్‌టెన్షన్ కోసం ప్రయత్నించినట్లు సోమనాథ్ ఆరోపించారు. చంద్రయాన్ 2 మూన్ ల్యాండింగ్ సమయంలో ప్రధాని మోదీని కలవకుండా అడ్డుకున్నారని సోమనాథ్ తన బుక్‌లో తెలిపారు. చంద్రయాన్2 ల్యాండింగ్ గురించి కూడా శివన్ తప్పుడు సమాచారం ఇచ్చారని, నిజానికి అది సాఫ్ట్‌వే ర్ లోపం వల్లే ల్యాండ్ కాలేదని, ల్యాండర్‌తో కాంటా క్టు కాలేదన్న శివన్ వాదన కరెక్టు కాదన్నారు. కిరణ్ కుమార్ చైర్మెన్‌గా ఉన్న సమయంలో చంద్రయాన్2 మిషన్ ప్రారంభమైందని, కానీ శివన్ ఆ ప్రాజెక్టుకు చాలా మార్పులు చేసినట్లు ఆరోపించారు. అతిగా పబ్లిసిటీ ఇవ్వడం వల్ల కూడా చంద్రయాన్2పై ప్రభావం పడిందన్నారు. చంద్రయాన్3 సక్సెస్ అయిన సమయంలో ప్రధాని మోదీ వచ్చి తనకు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం సంతోషంగా అనిపించిందని సోమనాథ్ చెప్పారు. ఇస్రో చైర్మెన్ సోమనాథ్ రాసిన స్వీయచరిత్ర బుక్‌ను లిపి పబ్లికేషన్స్ ప్రింట్ చేసింది.

# కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లపై అలహాబాద్ హైకోర్టు మండిపాటు




తెలంగాణ వీణ , జాతీయం : కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు తమను తాము దేవుళ్లుగా భావించుకుంటున్నారంటూ అలహాబాద్ హైకోర్టు మండిపడింది. వాళ్లు సాధారణ ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నారంటూ ఆవేదన వెలిబుచ్చింది. అహ్మదాబాద్‌లో రాత్రిపూట వెళ్తున్న ఓ జంట నుంచి ట్రాఫిక్ పోలీసులు బెదిరించి డబ్బుల వసూలు చేశారంటూ వచ్చిన వార్తలను కోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, న్యాయమూర్తి జసిస్ అనిరుద్ధ పి.మాయీ ధర్మాసనం దీనిపై శుక్రవారం జరిపింది. ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పోలీసులపై ఫిర్యాదు చేసేందుకు ఉద్దేశించిన హెల్ప్‌లైన్‌ను కలెక్టర్ కార్యాలయంలో మాత్రమే ఉంచడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. ''పోలీసులపై ఫిర్యాదు చేయాలంటే సామాన్యులు మీ కార్యాలయాల ముందు వరుస కట్టాలా? వారిని లోపలికి అనుమతించేదెవరు? మామూలు జనానికి పోలీస్ స్టేషన్లో కాలు పెట్టడమే కష్టం. ఇక పోలీస్ కమిషనర్, కలెక్టర్ కార్యాలయాల్లోకి వెళ్లడమైతే దాదాపుగా అసాధ్యం! మీ కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు దేవుళ్లలా, రాజుల మాదిరిగా ప్రవర్తిస్తారు. ఇవన్నీ క్షేత్రస్థాయి వాస్తవా లు. ఇంతకుమించి మాట్లాడేలా మమ్మల్ని రెచ్చగొట్టొద్దు''అని జస్టిస్ అగర్వాల్ అన్నారు. పోలీసులపై ఫిర్యాదులకు గ్రీవెన్స్ సెల్‌తో పాటు హెల్ప్‌లైన్ బర్ ఏర్పాటు చేయాలని, అందరికీ తెలిసేలా దాన్ని ప్రచారం చేయాలని గత విచారణ సందర్భంగా జారీ చేసిన ఆదేశాలు అమలు కాకపోవడంపై ధర్మాసనం అసంతృప్తి వెలిబుచ్చింది.

# కల్నల్ నియామకాల్లో మహిళలకు అన్యాయం



తెలంగాణ వీణ , జాతీయం : మహిళా అధికారులకు కల్నల్‌గా పదోన్నతి కల్పించేందుకు సైన్యం నిరాకరించడం నిబంధనలకు విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తమకు కల్నల్‌గా ప్రమోషన్ ఇ వ్వక పోవ డాన్ని సవాలు చేస్తూ పలువురు మహిళా సైనికాధికారులు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జె.బి.పార్ధీవాలా, జస్టిస మనోజ్ మిశ్రా ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. మహిళా సైనికాధికారులు సైనయంలో తమకు న్యాయంగా రావాల్సిన ప్రమోషన్లు, బాధ్యతలను చిరకాలం పాటు పోరాడి మరీ సాధించుకున్నారని అభిప్రాయపడింది.కల్నల్ ప్రమోషన్ల విషయంలో మహిళా అధకారుల రహస్య వార్షిక నివేదిక (సీఆర్)లకు సైన్యం కటాఫ్ తేదీని వర్తింపజేసిన తీరు వారికి అన్యాయం చేసేదిగా ఉందంటూ ఆక్షేపించింది. కనుక కల్నల్ ప్రమోషన్ల ప్రక్రియను 15 రోజుల్లోగా తాజాగా చేపట్టాలని సైన్యాన్ని ఆదేశించింది. లింగ వివక్షకు తావులేకుండా మహిళా సైనికాధికారులకు కూడా కల్నల్ తదితర పదోన్నతులు కల్పించాలంటూ 2020లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించడం తెలిసిందే. నేవీలో కూడా దీన్ని వర్తింపజేయాలంటూ కొద్ది రోజులకే మరో తీర్పు వెలువరించింది. సాయుధ దళాల్లో మహిళల పట్ల వివక్షకు చరమగీతం పాడేందుకు తమ తీర్పులు తోడ్పడతాయని ఆ సందర్భంగా వ్యాఖ్యానించింది.

## ఇక రిటైర్మెంట్ తీసుకోవాలనిపిస్తోంది.. రాజస్థాన్ మాజీ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు



తెలంగాణ వీణ , జాతీయం : రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ నెల 25వ తేదీన రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. మరోసారి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంటే.. ఈ సారి ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని కమలం పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీలూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నాయి. విమర్శలు, ప్రతివిమర్శలతో రాష్ట్రంలో ఎన్నికల హీట్ పుట్టిస్తున్నాయి.ఇక వసుంధరా రాజే మరోమారు ఝులావర్ నియోజకవర్గం నుంచే బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ క్రమంలో తాజాగా నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభలో తన కుమారుడు, ఎంపీ దుష్యంత్ సింగ్ ప్రసంగించిన తర్వాత రాజే మాట్లాడుతూ.. ఇక మీదట తాను రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని అనిపిస్తోందంటూ వ్యాఖ్యానించారు. 'నా కుమారుడు ప్రసంగం విన్న తర్వాత.. నేను ఇక రాజకీయాల నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని అనిపిస్తోంది. దుష్యంత్ పట్ల ప్రజలు ఎంతో ప్రేమ, ఆప్యాయతలు చూపిస్తున్నారు. ప్రజలు తనని సరైన మార్గంలోనే నడిపిస్తున్నారు. దుష్యంత్ సింగ్ గురించి నాకు ఇక ఎలాంటి బెంగా అవసరం లేదు' అంటూ వ్యాఖ్యానించారు.



తెలంగాణ వీణ

ఆదివారం 05.11.2023

05

# హైదరాబాద్


## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని నాగారంలో ప్రచారం..



తెలంగాణవీణ, నాగారం ; రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపిస్తే మానిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, అందరికి అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మొద్దనీ ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీకార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పాలేరులో నన్ను ఓడించేందుకు కేసీఆర్ డబ్బులు పంపిస్తున్నారు: పొంగులేటి




తెలంగాణ వీణ , హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం, పాలేరుకు పెద్ద మొత్తంలో డబ్బులు పంపించి తనను, తుమ్మల నాగేశ్వరరావును ఓడించాలని చూస్తున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శనివారం నేలకొండపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... డబ్బు ఒక్కటే ఎన్నికల్లో రాజకీయం చేయదని గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అహంకారనికి, అధికార మదానికి... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఫుల్‌స్టాప్ పెట్టే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని, మీకు అండగా తాము ఉంటామన్నారు. ముప్పై రోజుల పాటు కష్టపడితే, ఆ తర్వాత మీ కష్టాలు తీర్చే బాధ్యత తాము తీసుకుంటామన్నారు.

## టీడీపీ నేత మాగంటి బాబుకు బిగ్ షాక్



తెలంగాణ వీణ , హైదరాబాద్ : టీడీపీ నేత మాగంటి బాబుకు మరోసారి షాక్ తగిలింది. పోలీసులపై దాడి కేసులో మాగంటి బాబుకు సైబరాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. 41ఏ సీఆర్ పీసీ కింద సైబరాబాద్ పోలీసులు నోటీసులు అందజేశారు. అయితే, సెప్టెంబర్ 16వ తేదీన తన అనుచరులతో కలిసి మాగంటి బాబు హైదరాబాద్‌లోని ఓఆర్ఆర్‌పై హంగామా చేశారు. అక్కడ విధు ల్లో ఉన్న సీఐ, ఎస్ఐతో సహా పోలీసు సిబ్బందితో ఘర్షణకు దిగారు. వారి అంతుచూస్తానంటూ బహిరంగంగానే రెచ్చిపోయారు. దీంతో, పోలీసులకు విధులకు ఆటంకం కలిగించారన్న కారణంగా నార్సింగి పోలీసులు 41A CRPC కింద నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. ఘర్షణ జరిగిన రోజునే పోలీసులు.. మాగంటి బా బుపై కేసు నమోదు చేశారు. ఇక, తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారు.

## మరోసారి కేసీఆర్ సర్కార్‌కు వస్తుంది.. : పొన్నాల



తెలంగాణ వీణ , హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీకి విచక్షణ లేదు, అవగాహన లేదు, ఆలోచన లేదు, అనుభవం లేదన్నారు బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య. ఇవాళ జనగామ జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అహంకారంతోనే చేసే పనితోటి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయిపోయిందని, రాష్ట్రంలో మరోసారి కేసీఆర్ సర్కార్ కు అవకాశం ఇస్తారన్నారు. అది అవసరం, ఆవశ్యకత అని ఆయన వ్యాఖ్యానించారు. మరెన్నడు కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తదని ఆలోచన లేదని, కాంగ్రెస్ ది స్వయంకృత అపరాధమన్నారు.
కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు,బీసీలకు,మైనార్టీలకు దూరమైందని, మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవడం తథ్యమని పొన్నాల లక్ష్మయ్య ధీమా వ్యక్తం చేశారు. ప్రజల చెంతకు పాలన, ప్రజల చెంతకు డబ్బు చెందేలా కేసీఆర్ పరిపాలన అందిస్తున్నారని, మూడవసారి ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. ఓట్ల కోసం కాదు, రాజకీయాల కోసం కాదు, ప్రలోభాలతో కాదు ఇది చారిత్రక అవసరమన్నారు. కాంగ్రెసోళ్లు కలలుగంటున్నారని ఆయన విమర్శించారు. తాను పదవుల కోసం కాదని అధికారం కోసం కాదని పోస్టుల కోసం కాదని గౌరవం కోసం మాత్రమే బీఆర్ఎస్‌లోకి వచ్చానన్నారు. తనను ఎవ్వరు ఏమన్నా వారిది మూర్ఖత్వం అవుతుందని పొన్నాల లక్ష్మయ్య వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ ముక్కు నెలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలి : కిషన్ రెడ్డి



తెలంగాణ వీణ , హైదరాబాద్ :కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్ట్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు లక్షల కోట్లు అప్పు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అంధకార భవిష్యత్తుగా మారిందని వ్యాఖ్యానించారు. శనివారం కూలిన మేడిగడ్డ డ్యామ్‌ను బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఎంపీ లక్ష్మణ్ పరిశీలించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ నాణ్యత, నిర్మాణ లోపాల వల్లే దెబ్బ తిందన్నారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న కేంద్ర జలవిద్యుత్ నిపుణులకు లేఖ రాశామన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు వచ్చి చాలా తీవ్రమైన అంశాలను అందులో చేర్చారనిత తెలిపారు. అన్నారం బ్యారేజీ కింద ఉన్న పైర్ల నీరు నాణ్యత లోపించి వృథాగా పోతోందన్నారు. ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ నీరు కూడా నిల్వ లేదన్నారు. వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రజలు, ఇంజినీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నా.. ప్రాజెక్టు నిర్మాణం శాస్త్రీయంగా లేదన్నారు. సీఎం కేసీఆర్ ఇంజనీర్ అవతారమెత్తి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజలకు వరంగా మారిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి సీబీఐ విచారణకు అంగీకరించాలి. లక్షల కోట్ల ప్రజాధనాన్ని గోదావరి పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు 20 అంశాలపై డేటా అడగగా, రాష్ట్ర ప్రభుత్వం 11 అంశాలపై మాత్రమే నివేదిక ఇచ్చిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ముక్కు నెలకు రాసి ప్రజలకు క్షమాపణ కోరాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేదనడం కేంద్ర ప్రభుత్వం చీఫ్ ట్రిక్ అని అన్నారు. అదంతా కుట్ర మాత్రమే.. గతంలో బాగుంది అని ఇప్పుడు ఇలా చెప్పుతే ఎలా? అని ప్రశ్నించారు.

## నాజీవిత చరిత్ర పుస్తకం విడుదల చేస్తా : వీ హెచ్



తెలంగాణ వీణ , హైదరాబాద్ : హనుమంతుడు అందరి వాడే పేరుతో నా జీవిత చరిత్ర పుస్తకం విడుదల చేస్తానని వి.హనుమంతురావు ప్రకటించారు. శనివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..''50 ఏళ్ల నా అనుభవం లో విద్యార్థి, యూత్ కాంగ్రెస్, పీసీసీ అధ్యక్షులుగా, కేంద్ర , రాష్ట్ర మంత్రిగా అనుభవాన్ని అంతా పుస్తకంగా రాస్తాను. వచ్చే తరం వారికి తెలియాలని ఈ బుక్ రాస్తున్నా. నాకు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది. కానీ కొన్ని శక్తుల వల్ల పోయింది.నాతో కేసీఆర్, చంద్రబాబు పని చేశారని అనుభవాలు వచ్చే తరానికి తెలియాలి. సంజయ్ గాంధీ ఆలోచనతో ఓల్డ్ సిటీలో 50 రోజులు తిరిగాను. రాజీవ్‌గాంధీ నన్ను పీసీసీ అధ్యక్షుడుని చేశారు. నేను సహాయం చేసిన వారి పై కూడా పుస్తకంలో రాశాను. రాజకీయంగా ఎదుగుదలలో నష్టాన్ని కూడా ఆ పుస్తకంలో రాస్తాను. డిసెంబర్ 7వ తేదీన ఇందిరపార్క్ దగ్గర వెంకటరామిరెడ్డి హాల్లో పుస్తక ఆవిష్కరణ ఉంటుంది. దీనికి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చౌహాన్, కర్ణాటక మంత్రి బొసురాజు, దీపాదాస్ మున్షి ఈ కార్యక్రమానికి హాజరవుతారు. నాయ కుల వెంట తిరిగితే పదవులు రావు. గ్రామాల్లో తిరగండి కష్టపడండి. పార్టీలు మారకుండా ఉన్న పార్టీలోనే ఎదగాలి. ఉన్నా పార్టీలోనే చచ్చేవరకు ఉండాలి. కేసీఆర్‌కు సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం సింబాలిక్‌గా ఉంది. రైతు ఆత్మహత్యలు, ముగ్గురు అమ్మాయిలపై అత్యాచారం జరిగితే అక్కడ పోరాడను. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ హన్మంతరావు ఉంటారు'' అని వీహెచ్ చెప్పారు.

## పార్టీ మారుతున్న విజయశాంతి?



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న సమయంలో పలువురు కీలక నేతలు బీజేపీని వీడారు. తాజాగా బీజేపీకి సంబంధించిన ఒక వార్త వైరల్ అవుతోంది. ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ విజయశాంతి కూడా బీజేపీని వీడుతున్నారనేదే ఆ వార్త. ఇంతవరకు బీజేపీ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో విజయశాంతి పేరు లేని సంగతి తెలిసిందే. దీంతో, ఆమె తీవ్ర అసహనంతో ఉన్నారు. సోషల్ మీడియా ద్వారా ఆమె చేస్తున్న వ్యాఖ్యలు బీజేపీని వ్యతిరేకించేలా ఉంటున్నాయి. పార్టీ కార్యక్రమాల్లో కూడా ఆమె పాల్గొనడం లేదు. ఈ క్రమంలో బీజేపీకి ఆమె గుడ్ బై చెపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు విజయశాంతితో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడారని చెపుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని విజయశాంతిని రేవంత్ రెడ్డి ఆహ్వానించారని సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ప్రచారం చేయాలని రేవంత్ కోరారని... పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ టికెట్ ఇస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలుస్తోంది. రెండు, మూడు రోజుల్లో కాంగ్రెస్ లో విజయశాంతి చేరుతున్నారని సమాచారం. ఇదే జరిగితే బీజేపీకి మరో ఎదురుదెబ్బ తగిలినట్టే.

## గొర్లను మింగేటోడు కేసీఆర్ అయితే.. బర్లను మింగేటోడు రేవంత్ రెడ్డి

తెలంగాణ వీణ , హైదరాబాద్ : గొర్లను మింగేటోడు కేసీఆర్ అయితే, బర్లను మింగేటోడు రేవంత్ రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు ఎంపీ అరవింద్. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ నేనే కట్టిన అనే చంద్రబాబు ఇక్కడ అభ్యర్థులను ఎందుకు పెట్టడం లేదన్నారు ఎంపీ అరవింద్. అభ్యర్థులను పెట్టకుండా కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబు సపోర్ట్ చేస్తున్నాడని విమర్శించారు. అవినీతి కేసీఆర్ ను మించిన రేవంత్ రెడ్డి పూర్తిగా చంద్రబాబు కంట్రోల్ ఉంటాడని, చక్కెర ఫ్యాక్టరీలను నాశనం చేసింది చంద్రబాబు అని ఆయన మండిపడ్డారు. మేము ముస్లింలను కూడా ఓట్లు వేయాలని కోరుతున్నామని, రానున్న కాలంలో ముస్లిం బస్తీలకు కూడా రోడ్ షో లు వస్తాయన్నారు ఎంపీ అరవింద్. కార్పొరేటర్, కౌన్సిలర్ లను కొని రాజకీయాలు చేయడం లేదు ప్రజలను నమ్మి రాజకీయాలు చేస్తామని ఆయన వ్యాఖ్యానించారు. డిసెంబర్ 4వ తేదీన 20 మంది కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యే లుగా పోటీ చేసే వాళ్ళు బీఆర్ఎస్ లో చేరతారని చెప్పారు. అందుకే రైతుల ఓట్లు వృధా కాకుండా బీజేపీని గెలిపించాలని కోరారు.దేశంలో చెరకు ఫ్యాక్టరీలు ఏ రకంగా నడవాలో కేంద్ర ప్రభుత్వానికి ఒక పాలసీ ఉందని ఎంపీ అరవింద్ వ్యాఖ్యానాఇంచారు. బీజేపీ ప్రభుత్వం ప్రణాళిక బద్ధ పాలసీలతో మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి నడిపిస్తుందన్నారు. మూతపడ్డ చాలా ఫ్యాక్టరీలను రాష్ట్రాలలో తెరిపించామన్నారు. పసుపు బోర్డు కాస్త ఆలస్యమైన ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చమని చెప్పారు. బీడీ కార్మికుల సమస్యలు బాగా ఉన్నాయని అధికారం లోకి వచ్చాక వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

## కేటీఆర్‌పై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్



తెలంగాణ వీణ , హైదరాబాద్ : హైదరాబాద్‌లో పెట్టాలనుకున్న ఫాక్స్‌కాన్ సంస్థను కర్ణాటకలో పెట్టాలని కాంగ్రెస్ నేత, అక్కడి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లేఖ రాశారన్న మంత్రి కేటీఆర్ ఆరోపణలపై తెలంగాణ కాంగ్రెస్ స్పందించింది. ఈ మేరకు శనివారం పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ మాట్లాడుతూ... అబద్ధపు ప్రచారం చేయడంలో కేటీఆర్ నెంబర్ వన్ అన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి ఓ కంపెనీకి లేఖ రాశారని కేటీఆర్ తప్పుడు మాటలు చెబుతున్నాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే కేటీఆర్ ఇలాంటి మాటలు చెబుతున్నారన్నారు. తమ పార్టీ మీద బురద జల్లే ప్రయత్నం సరి కాదన్నారు. తమ వార్ రూమ్ నుంచి డీకే శివకుమార్‌తో తాము మాట్లాడామని, ఆయన లెటర్ హెడ్‌ని ట్యాంపర్ చేశారని చెప్పారని అన్నారు. దీనికి సంబంధించి పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదయినట్లు చెప్పారు. కేటీఆర్ గ్రామస్థాయి, బూతుస్థాయి నాయకుడి లాగా మాట్లాడారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎలా బద్నాం చేయాలా? అని కేటీఆర్ కంకణం కట్టుకున్నారన్నారు. ఫేక్ న్యూస్, మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఓయులో బస్సు పెట్టి... కర్ణాటక రాష్ట్రానికి రావాలని సవాల్ విసిరితే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు స్పందించలేదన్నారు.

## ఈ నెల 7వ తేదీన బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి: లక్ష్మణ్



తెలంగాణ వీణ , హైదరాబాద్ : ఈ నెల 7వ తేదీన ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న బీసీల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ సభకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారని, ఈ నేపథ్యంలో ఇది ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపే సభ అన్నారు. బీసీని ముఖ్యమంత్రి చేస్తామని అమిత్ షా ప్రకటించడాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. అందుకే బీసీలు ముఖ్యమంత్రి అయ్యేది లేదు.. బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదని రాహుల్ గాంధీ అవహేళన చేశారని మండిపడ్డారు. ఈ సభను విజయవంతం చేసి బీసీల పట్ల చిన్నచూపు కలిగిన కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి గుణపాఠం చెప్పాలన్నారు. పెద్ద ఎత్తున ఈ సభకు తరలి రావాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించే దమ్ము ఉందా? అని నిలదీశారు. రాష్ట్రంలో ఐదు లక్షల మందికి పైగా బీసీలు ఉద్యోగ, ఉపాధి లేకుండా ఉన్నారని వాపోయారు.

## మల్లారెడ్డి వర్సెస్ మైనంపల్లి.. పేలుతున్న మాటల తూటాలు



తెలంగాణ వీణ , హైదరాబాద్ : మైనంపల్లి హన్మంతరావు ఓ రౌడీ అంటూ మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఆయన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మైనంపల్లిని బీఆర్ఎస్‌లో గెంటేస్తే కాంగ్రెస్‌లోకి వెళ్లాక పిచ్చోడయ్యాడంటూ మండిపడ్డారు. మైనంపల్లి గెలిచేది లేదు.. చేసేది లేదని విమర్శలు గుప్పించారు.''దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది. బస్తీ దవాఖానలతో అందరికీ వైద్యం అందుతోంది. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయి. ఐటీ రంగం కూడా ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందింది. కాంగ్రెస్ అంటే ఒక స్కాం.. కేసీఆర్ అంటే అభివృద్ధి. మాయమాటలు చెప్పడమే కాంగ్రెస్ పని.. కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేక పరిశ్రమలు మూత పడ్డాయి. రేవంత్ రెడ్డి ఎంపీగా మల్కాజ్ గిరికి ఏం చేశాడు?. కనీసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి ఏం ఉద్ధరిస్తాడు'' అంటూ మల్లారెడ్డి ధ్వజమెత్తారు.

### పర్వతాహరణతో నల్లమల్ల ఖ్యాతిని చాటి చెప్పిన విద్యార్థి

## తెలంగాణ వీణ నాగర్ కర్నూల్



అచ్చంపేట . నాగర్ కర్నూల్ జిల్లా బాల్మూర్ మండలం కొండనాగుల డిగ్రీ కాలేజ్ విద్యార్థి జయరాం సిక్కిం లోని ఏఎండి పర్వతాన్ని అధిరోహించి నల్లమల్ల క్యాతిని దేశానికి చాటి చెప్పాడు. సిక్కిమ్ లోని 920-22. పర్వతాన్ని 5300 మీటర్ల ఎత్తున్న పర్వతాన్ని అరు గంటల లో అధిరోహించి రాష్ట్రం నుండి మొదటి స్థానంలో నిలిచాడు. పర్వతాన్ని అధిరోహించి శనివారం కాలేజ్ కు వచ్చిన విద్యార్థి కాలేజ్ ప్రిన్స్ పాల్ రామచంద్రం, సిబ్బంది జయరామ్ ను ఘనంగా సన్మానించారు. నల్లమల్ల, కాలేజ్ కాదని దేశస్థాయిలో చాటి చెప్పిన జయరాం ను అభినందించారు . ఈ కార్యక్రమములో సిబ్బంది,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గోన్నారు. ఫోటో రైటప్ 04ACPT 01.విద్యార్థిని సన్మా నిస్తున్న కాలేజ్ సిబ్బంది.



## కేబినెట్‌లో కరవుపై ఎందుకు చర్చించలేదు : అచ్చెన్న

తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : రాష్ట్రంలో కరవు బారిన పడి లక్షలాది ఎకరాల్లో కళ్లముందే పంటలు ఎండిపోతున్నా కనీసం కేబినెట్ భేటీలో చర్చించకపోవడం జగన్ రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం అన్నారు ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు. 70శాతం మంది ఆధారపడిన వ్యవసాయం రంగం పట్ల జగన్ ఉదాసీన వైఖరికి ఈ ఘటన అద్దం పడుతోందన్నారు. తమది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే ఏపీ సీఎంకు.. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు కరవుతో ప్రజలు వలసబాట పడుతున్నది కనిపించడం లేదా? అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగునీరు అందక పడుతున్న అవస్థలపై కేబినెట్‌లో చర్చించే తీరిక కూడా లేదా? అన్నారు. రైతుల బాధలు కేబినెట్‌లో చర్చించేంత ప్రధాన సమస్యగా వారికి కనిపించ లేదా? అని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో కరవు వల్ల రూ.30వేల కోట్ల నష్టం జరిగిందని కేంద్రానికి నివేదించగా.. ఇక్కడ వ్యవసాయ రంగంపై కనీస సమీక్ష కూడా లేకపోవడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి, ఇరిగేషన్ మంత్రి దోచుకోవడం, చంద్రబాబుపై ఎలా అక్రమ కేసులు నమోదు చేయాలా అని కుట్రలు పన్నుతున్నారు తప్పితే.. రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఎస్డీఆర్ఎఫ్ కింద కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి జూలైలో రూ.500 కోట్లు విడుదల చేస్తే.. జగన్‌కు కనీసం పంటలు కాపాడటానికి, తాగునీటి వసతి కల్పనకు రూపాయి ఖర్చు చేయలేదన్నారు. కరవు తీవ్రంగా ఉంటే.. జగన్ రెడ్డి మొక్కుబడిగా 103 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి చేతులు దులిపేసుకున్నారన్నారు. రాష్ట్రంలో కరవుకు ప్రజలు బలవడానికి, రైతులు, రైతు కూలీల వలసలకు జగన్ దోపిడీ పరిపాలనే కారణమన్నారు. గత టీడీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు ఐదేళ్లలో రూ.68వేల కోట్లు ఖర్చు చేయగా.. జగన్ రెడ్డి రూ.25వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే లక్షలాది మంది పేదల వలసలు ఉండేవి కావన్నారు. పట్టిసీమను వట్టిసీమ అన్నారని.. ఇప్పుడు పట్టిసీమ నీరే ఆధారమైందన్నారు. పట్టిసీమపై నిందలు వేసినందుకు జగన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఇంతటి కరవు తాండవిస్తున్నా, పేద ప్రజలు అల్లాడుతున్నా కరవు సాయం ప్రకటించలేదన్నారు. కనీసం బోర్లలో నీరు వాడుకుందామన్నా.. కరెంట్ కోతలతో రైతులు అల్లాడుతున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో కరవును ఎదుర్కొనేందుకు ట్రాక్టర్లతో నీటి సరఫరా, రెయిన్ గన్లు, పంట కుంటలు ఏర్పాటు చేశామన్నారు. నేడు కరవు మండలాల ప్రకటనలోనూ మోసం చేస్తున్నారని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర దుర్భిక్షంపై చర్చించి రైతులను తగిన విధంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# చదువు పేదవాడి తలరాతమార్చే అస్త్రం

తెలంగాణ వీణ , జనరల్ : రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో సుమారు 76 శాతం ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ వర్గాలకు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డా. మేరుగు నాగార్జున అన్నారు. శనివారం చింతలపూడిలో సూమారు రూ. 13 కోట్లతో నిర్మించిన డా బి.ఆర్.అంబేద్కర్ గురుకుల (బాలురు) పాఠశాల నూతన భవనాన్ని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ లతో కలిసి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డా. మేరుగు నాగార్జున ప్రారంభించారు. అనంతరం డా. బి.ఆర్. అంభేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డా. మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బి.సి. , మైనారిటీ వర్గాల ఇంటితలుపు తట్టి మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల కింద 2 లక్షల 35 వేల కోట్ల రూపాయలు అన్ని వర్గాల సంక్షేమానికి విడుదల చేస్తే అందులో ఎస్సీ, ఎస్టీ, బి.సి. , మైనారిటీ వర్గాలకు లక్షా 67 వేల కోట్ల రూపాయలు అందించామన్నారు. జగనన్న ప్రభుత్వంలో సామాజిక న్యాయం సాధ్యమైయిందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో డా. బి.ఆర్. అంభేద్కర్ ఆశయాలు విరాజిల్లుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిక్షణం పేదవారి సంక్షేమం కోసం పరితపిస్తూ ప్రభుత్వం వారికి అమలు చేస్తున్న పథకాలు వారికి అందుతున్నాయో లేదో అనేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిశీలించడం జరుగుతున్నదన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యనిస్తున్నదన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న ఈ గురుకుల పాఠశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దళిత విద్యార్థులు, తల్లిదండ్రుల తపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు.ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్ కో-ఆర్డినేటర్ యన్. సంజీవరావు, ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, తహశీల్దారు కృష్ణజ్యోతి, యంపిడిఓ మురళీ కృష్ణ, లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, లేబర్ వెల్ఫేర్ వైస్ చైర్మన్ దయాల నవీన్, ఎపి క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ పందు జగదీష్, పలువురు స్థానిక వైఎస్,ఆర్ సిపి నాయకులు పాల్గొన్నారు.





# 2024 CLAT ప్రవేశ పరీక్ష దరఖాస్తు చివరి తేదీ వారంరోజుల పొడిగింపు




తెలంగాణ వీణ,శామీర్‌పేట: 2024సీ ఎల్, ఏ టీ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చివరి తేదీ ఒక వారం రోజుల పొడిగించడం జరిగిందని నల్సార్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ కృష్ణ దేవరావు జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల కన్సార్టియం తరపున కింది పత్రికా ప్రకటన విడుదల చేశారు . జాతీయ న్యాయ విద్యాలయాల మండలి (ఎన్, ఎల్, యూ ల కన్సార్టియం), ఆ న్యాయ విశ్వవిద్యాలయాలలో ప్రవేశం కోసం రాసే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ సీ ఎల్, ఏ టీ 2024 కోసం దరఖాస్తు గడువును పొడిగించింది . 2024 విద్యా సంవత్సరానికి సంబంధించిన కామన్ లా అడ్మిషన్ టెస్ట్ ("సీ ఎల్, ఏ టీ") దరఖాస్తు తేదీని శుక్రవారం, నవంబర్ 03, 2023 నుండి శుక్రవారం 11:59 PM, నుండి నవంబర్ 10, 2023 వరకు పొడగించిందన్నారు. నేషనల్ లా యూనివర్సిటీల కన్సార్టియం ("కన్సార్టియం") ఇరవై-మూడు సభ్యుల జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ("ఎన్, ఎల్, యూ s") బృందం. ఇటీవలే జరిగిన ఎన్, ఎల్, యూ ల ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో సీ ఎల్, ఏ టీ2024 కోసం చివరి తేదీని పొడిగించాలని నిర్ణయించాయి. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం హైదరాబాద్ కూడా ఈ కన్సార్ షియం లో ముఖ్య పాత్ర పోషస్తూ ఉన్నది .న్యాయ విద్య యొక్క ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో కన్సార్టియం స్థాపించబడింది. జాతీయన్యాయ విశ్వ విద్యాలయాలలో , ఎల్ ఎల్ బీ ( అండర్ గ్రాజువేషన్ ) ,ఎల్ ఎల్ ఎమ్ ( పోస్ట్ గ్రాజువేషన్ ) అడ్మిషన్ల కోసం ,అత్యంత సమగరమూ, న్యాయబద్ధం, అయిన అడ్మిషన్ విధానం కోసం ,కన్సార్షియం , కామన్ లా అడ్మిషన్ టెస్ట్ నిర్వహించడం జరుగుతున్నది . సీ ఎల్, ఏ టీ2024 ఈ సంవత్సరం అంటే డిసెంబర్ 03, 2023న నిర్వహించ బడుతుంది . దరఖాస్తు గడువులో ఈ పొడిగింపు వలనసీ ఎల్, ఏ టీ 2024 రాయాలని భావిస్తున్న అభ్యర్థులకు దరఖాస్తు కోసం మరి కొంత సమయం దొరుకుతుందన్నారు. ఈ తేదీ పెంపు అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి . ప్రతిష్టాత్మక జాతీయ న్యాయ విశ్వ విద్యాలయాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాన్ని పొందే దానికి సీ ఎల్, ఏ టీ2024 కి హాజరయ్యే పరీక్షనే మార్గం సీ ఎల్, ఏ టీ2024 , జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఏదైనా సహాయం కోసం, కన్సారషియం ను కింద పద్ధతుల్లో సంప్రదించవచ్చు. ఇమెయిల్: clat@consortiumofnlus.ac.in ఫోన్: 080 47162020 ఉదయం 10:00 నుండి సాయంత్రం 05:00 గంటల మధ్య).

### బాధ్యతాయుతమైన నాయకులుగా తీర్చిదిద్దడమే

# ఈఎంయూఎన్ - 2023 లక్ష్యం





తెలంగాణ వీణ,శామీర్‌పేట: విద్యార్థులు చిన్న వయస్సు నుండే బాధ్యతాయుతమైన నాయకులుగా తీర్చిదిద్దాలని, పర్యావరణం, దేశం పట్ల జవాబుదారీతనం వహించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎక్స్ లెన్సియా గ్రూప్ ఆఫ్ కాలేజీస్ నమ్ముతుందని ఎక్స్ లెన్సియా గ్రూప్ ఆఫ్ కాలేజీస్ డైరెక్టర్ మురికి వెంకట్ అభిప్రాయపడ్డారు. తూంకుంట మున్సిపాలిటీ ఉప్పరపల్లిలోని ఎక్స్ లెన్సియా గ్రూప్ ఆఫ్ కాలేజీస్ లో ఈఎంయూఎన్-2023 రెండు రోజుల కార్యక్రమాన్ని శనివారం గ్రేడ్ 11 సీబీఎస్ఈ సెక్రటరీ జనరల్ మాస్టర్ ఆధర్వ్ ఫిరోజ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి దేశం పట్ల జవాబుదారీతనం, పర్యావరణంపై అవగాహన కలిగి ఉండడడంతో పాటు బాధ్యతాయుతమైన నాయకులుగా ఎదగాలని గ్రూప్ ఆఫ్ కాలేజీస్ భావిస్తుందన్నారు. అందులో భాగంగా ఈఎంయూఎన్ - 2023ను ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుంచి 450 మంది ప్రతినిధులు పాల్గొన్నట్లు వివరించారు. ప్రపంచ సమస్యలపై చర్చలు, ఏకోసిస్టమ్ పునరుద్ధరణ ప్రధాన నినాదంగా సరైన ఇతివృత్తంతో ఈ ఈవెంట్ జూనియర్ కళాశాల విభాగంలో నిర్వహించబడే ఒక రకమైన కార్యక్రమం అన్నారు. యూఎన్హెచ్ఆర్సీ, యూఎన్డీపీ, యూఎన్ఎస్ఈఏ, ఎఫ్ఏవో, యూఎన్ సీఎస్ డబ్ల్యు, లోక్సబ్, టీఎల్ఎ, ఐపీ, ఇండియన్ వార్, క్యాబినెట్, జీ-20 అనే 10 కమిటీలు ఈ ఎంయూఎన్ ఏర్పాటు చేయగా అనుభవజ్ఞులైన, ఉద్వేగభరితమైన వారి అధ్యక్షతన చర్చలు, తీర్మానాలు ఉంటాయన్నారు. ఇలాంటి ఈవెంట్లతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శరణార్థులకు సహాయం చేయడం, పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణపై యూఎన్ దశాబ్దంతో వారి సహకారం అందించడం కోసం యూఎన్హెచ్ఆర్సీ నుంచి ఈ ఈఎంయూఎన్ అధికారిక ధృవీకరణను కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ అసెస్మెంట్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్లో దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ మహేష్, యూఎన్డీపీలో యూత్ సోషల్ ఎంటర్ ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్లో యూత్ ఎంగేజ్మెంట్ అసిస్టెంట్ మోలీశర్మ, స్వాతి సక్సేనా, ప్రధానోపాధ్యాయులు, సీవోవోలు, సెంటర్ హెడ్లు పాల్గొన్నారు.



### గజ్వేల్ లో కెసిఆర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం :

### వంటేరు ప్రతాప్ రెడ్డి

తెలంగాణ వీణ, గజ్వేల్ ; మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో ఎంపీపీ పాండు గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని మర్కుక్ మండల ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కెసిఆర్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని పాములపర్తి గ్రామంలో పెద్ద ఎత్తున బోనాలతో డప్పుల దరువులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచారానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విచేసేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు హ్యాట్రిక్ ఖాయమని, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షతులై బిఆర్ఎస్ కు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు. కెసిఆర్ నేతృత్వంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ సి యాదవ్ రెడ్డి హరిపంతులు,తాడూరి స్వామి గౌడ్,పిట్ల సత్యనారాయణ,కనకయ్య,నరేందర్ రెడ్డి,బోయిని మురళీకృష్ణ బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



### హైదరాబాద్‌లో 200 మంది ఉత్సాహవంతులైన యమహా అభిమానులను

# ఉర్రూతలూగించిన యమహా ట్రాక్ డే ఈవెంట్




తెలంగాణ వీణ,శామీర్‌పేట: యమహా ట్రాక్ డే ఈవెంట్ హైదరాబాద్‌లో 200 మంది ఉత్సాహవంతులైన యమహా అభిమానులను ఉర్రూతలూగించింది. ఇండియా యమహా మోటర్ (IYM) ప్రైవేట్ లిమిటెడ్, తన వినియోగదారుల కోసం నవంబర్ 4-5, 2023 తేదీలలో హైదరాబాద్‌లోని షామీర్‌పేట్‌లోని చికేన్ సర్క్యూట్‌లో ప్రత్యేకమైన ట్రాక్ డే ఈవెంట్‌ను నిర్వహించగా శనివారం YZF-R15, MT-15 , FZ సిరీస్ మరియు AEROX 155 మోడళ్లతో సహా దాదాపు 200 మంది యమహా యజమానులు రేస్ట్రాక్‌పై రైడింగ్ చేయడంలో ఆనందాన్ని అనుభవించారు. ట్రాక్ డే తో రాబోయే YZF-R3 మరియు MT-03 యొక్క ప్రత్యేక ప్రదర్శనతో పాటు ఇప్పటికే ఉన్న మరియు అత్యంత డిమాండ్ ఉన్న యమహా శ్రేణి కూడా బ్రాండ్ ప్రత్యేకంగా ప్రదర్శన చేసింది.హైదరాబాద్, 5 నవంబర్ 2023: ఇండియా యమహా మోటర్ (IYM) ప్రైవేట్ లిమిటెడ్, తన వినియోగదారుల కోసం నవంబర్ 4-5, 2023 తేదీలలో హైదరాబాద్‌లోని షామీర్‌పేట్‌లోని చికేన్ సర్క్యూట్‌లో ప్రత్యేకమైన ట్రాక్ డే ఈవెంట్‌ను నిర్వహించింది. ఉత్తేజకరమైన "ది కాల్ ఆఫ్ ది బ్లూ" బ్రాండ్ ప్రచారం లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. హైదరాబాద్ మరియు సమీప ప్రాంతాల నుండి దాదాపు 200 మంది యమహా యజమానులు మరియు 500 కంటే ఎక్కువ మంది యమహా అభిమానుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యానికి ఈ కార్యక్రమం సాక్ష్యమిచ్చింది, ఇది అసాధారణ విజయాన్ని సాధించింది.హైదరాబాద్‌లోని షామీర్‌పేట్‌లోని అత్యాధునిక చికేన్ సర్క్యూట్‌లో నిర్వహించిన ట్రాక్ డే ఈవెంట్ యమహా యజమానులకు , తమ స్వంత యమహా మోటర్‌సైకిళ్లను నడుపుతూ థ్రిల్‌ను అనుభవించే అద్భుతమైన అవకాశాన్ని అందించింది. యమహా ట్రాక్ డేలో పాల్గొనే వారు లీన్ యాంగిల్స్, హై-స్పీడ్ కార్నరింగ్, ఖచ్చితమైన బ్రేకింగ్ మరియు బాడీ మూవ్‌మెంట్ యొక్క డైనమిక్స్‌ను అన్వేషించే అవకాశాన్ని పొందారు, అదే సమయంలో వారి మెషీన్‌లలో అందుబాటులో ఉన్న క్విక్ షిఫ్టర్‌లు మరియు ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌ల వంటి అధునాతన ఫీచర్‌ల ప్రయోజనాలను కూడా తెలుసుకోగలిగారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సినిమా / క్రీడలు

ఆదివారం 5, 11, 2023





## అతనే నా సూపర్ హీరో ఓపెన్‌గా చెప్పేసిన సమంత

తెలంగాణ వీణ , సినిమా : 'కెప్టెన్ మార్వెల్ నాకు అత్యంత ఇష్టమైన సూపర్‌హీరో. ఈసారి ముగ్గురు శక్తివంతమైన సూపర్‌హీరోలు చెడుపై మంచి సాగించే అంతిమ యుద్ధంలో పాల్గొంటున్నారు' అని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. మార్వెల్ స్టూడియోస్ నిర్మించిన 'ది మార్వెల్స్' చిత్రం ఈ నెల 10న ఇంగ్లీష్, తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ఈ చిత్రానికి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను హైదరాబాద్‌లో ఆవిష్కరించింది సమంత.ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ 'మార్వెల్ ఇండియాతో కలిసి ప్రయాణం చేయడం థ్రిల్లింగ్‌గా ఉంది. యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌గా 'ది మార్వెల్స్' ప్రేక్షకులకు థ్రిల్‌ని పంచుతుంది. ఈ దీపావళికి పెద్ద స్క్రీన్‌పై ఈ సినిమా చూడాలని ఉత్సాహంగా ఉంది' అని పేర్కొంది. 'ఖుషీ' తర్వాత తెలుగులో మరే చిత్రాన్ని అంగీకరించలేదు సమంత. హిందీలో మాత్రం వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నది.

## లావణ్య పెళ్లిచీరకో ప్రత్యేకత

తెలంగాణ వీణ , సినిమా : 'అందాల రాక్షసి' సినిమాతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టిన లావణ్య త్రిపాఠి తాజాగా వరుణ్‌తేజ్‌ను పెళ్లాడి మెగా ఇంటి కోడలుగా మారింది. ఇటలీలో జరిగిన ఈ వివాహానికి ఇరు కుటుంబాల బంధువులు, కొద్దిమంది సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. వివాహం సందర్భంగా లావణ్య కట్టుకున్న కాంచీపురం చీరకు ఓ ప్రత్యేకత ఉన్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ చీరపై లావణ్య, వరణ్ ముద్దుపేర్లు ఉన్నాయి. చీరపై తెలుగులో 'వరుణ్-లావ్' అని రాయించి ఇన్ఫినిటీ సింబల్ వేయించారు. అంటే.. తమ ప్రేమ అనంతమన్న ఉద్దేశంతో అలా రాయించి ఉండొచ్చని అభిమానులు చెబుతున్నారు. తెలుగింటి కోడలు అయిన లావణ్య తన పెళ్లి చీరపై తెలుగులో ఇలా రాయించడం చూసి నెటిజన్లు మురిసిపోతున్నారు.





## ఆసుపత్రికి వెళ్లిన తమిళ స్టార్ హీరో విజయ్

తెలంగాణ వీణ , సినిమా : కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ 'లియో' సినిమాతో మరో సూపర్ హిట్ ను సొంతం చేసుకున్నాడు. ఈ చిత్రం దాదాపు రూ. 500 కోట్లు వసూలు చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమా సక్సెస్ మీట్ ను నిన్న గ్రాండ్ గా నిర్వహించారు. మరోవైపు విజయ్ ఓ ఆసుపత్రిలో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఓ హాస్పిటల్ నుంచి విజయ్ బయటకు వస్తున్న వీడియో దృశ్యాలు అభిమానులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అయితే విజయ్ ఆసుపత్రికి ఎందుకు వెళ్లారనే విషయంపై ఆయన సన్నిహితులు క్లారిటీ ఇచ్చారు. విజయ్ మక్కల్ ఇయక్కం సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ ను పరిమర్శించడానికి ఆయన ఆయన ఆసుపత్రికి వెళ్లారట. విపరీతమైన అలసట కారణంగా ఆనంద్ చెన్నైలోని ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ఆయనను పరామర్శించేందుకు ఈ ఉదయం విజయ్ ఆసుపత్రికి వెళ్లారు. అనంతరం తన తదుపరి సినిమా షూటింగ్ కోసం విజయ్ బ్యాంకాక్ కు పయనమయ్యారు. ప్రస్తుతం ఆయన వెంకట్ ప్రభు దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు.

## టాలీవుడ్‌లో విషాదం


### సీనియర్ నటుడు ఈశ్వరరావు ఇకలేరు

తెలంగాణ వీణ , సినిమా : సీనియర్ నటుడు ఈశ్వరరావు కన్నుమూశారు. అమెరికాలోని మిచిగన్‌లో తన కుమార్తె ఇంటికి వెళ్లిన ఆయన అక్కడే తుదిశ్వాస విడిచాడు. అక్టోబర్ 31నే ఆయన కన్నుమూయగా ఆలస్యంగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈశ్వరరావు తెలుగులో దాదాపు 200 పై చిలుకు చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించారు. దాసరి నారాయణరావు తెరకెక్కించిన 'స్వర్గం-నగరం' ఈశ్వరరావు తొలి చిత్రం. తొలిసినిమాతోనే నంది అవార్డును సొంతం చేసుకున్నారు ఈశ్వరరావు. ఆ సినిమా తర్వాత ఈశ్వరరావుకి అవకాశాలు ఊపందుకున్నాయి. దేవతలారా దీవించండి, యుగపురుషుడు, ప్రేమాభిషేకం, జయంమనదే, ప్రెసిడెంట్‌గారి అబ్బాయి, దయామయుడు, శభాష్‌గోపీ, ఘరనామొగుడు తదితర చిత్రాల్లో మంచి పాత్రలు పోషించారు ఈశ్వరరావు. చిరంజీవి 'ఘరానామొగుడు' ఈశ్వరరావు చివరి సినిమా. ఆ సినిమా తర్వాత ఆయన పలు ధారావాహికల్లో కూడా నటించారు. పరిశ్రమలో సౌమ్యుడు, మంచి నటుడిగా పేరుగాంచిన ఈశ్వర రావు మరణం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ తీవ్ర విచారం వ్యక్తం చేసింది.



## మహేష్ ఫ్యాన్స్‌కు క్రేజీ అప్‌డేట్

తెలంగాణ వీణ , సినిమా : టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ సూపర్ స్టార్ మహేష్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గుంటూరు కారం'. అప్పుడెప్పుడో ఏడాదిన్నర్గం కిందట మొదలైన ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం షూటింగ్ చివరి దశకు వచ్చేసింది. ఇక ఈ సినిమా సంక్రాంతి పండగను ఆర్నెళ్ల ముందే లాక్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఈ సినిమా సంక్రాంతికే ఫిక్స్ అని నిర్మాత నాగవంశీ బల్లగుద్ది చెప్పాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సంబంధించి నాలుగు పాటలకు సంబంధించిన మేకింగ్‌తో పాటు ఓ చిన్న టాకీ పార్టు ఉందట. త్రివిక్రమ్ కూడా ఈ సారి బాబును మాములుగా చూపించట్లేదని ఇన్‌సైడ్ టాక్. అతడు, ఖలేజా సినిమాలో క్యారెక్టర్‌లకు మాస్ తోడైతే ఏ రేంజ్‌లో ఉంటుందో మహేష్ రోల్ ఆ రేంజ్‌లో ఉంటుందట. ఇదిలా ఉంటే.. ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌కు సంబంధించిన ఓ అప్‌డేట్ సోషల్ మీడియాను ఊపేస్తుంది. ఎప్పుడెప్పుడా అంటూ మహేష్ ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న గుంటూరు కారం ఫస్ట్ సింగిల్ ఆల్రెడీ రెడీ అయిపోయిందని నాగవంశీ ఇదివరకే క్లారిటీ ఇచ్చాడు. ఎప్పుడు రిలీజ్ అన్నది మాత్రం చెప్పలేదు. అయితే తాజాగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ను త్రివిక్రమ్ బర్త్ డే కానుకగా.. వచ్చే మంగళవారం (నవంబర్ 07) రిలీజ్ చేయబోతున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక దీనిపై మేకర్స్ కూడా క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.



## సచిన్ రికార్డును బద్దలు కొట్టిన రచిన్ రవీంద్ర



తెలంగాణ వీణ , క్రీడలు : వన్డే ప్రపంచకప్ లో భాగంగా పాకిస్థాన్ తో జరుగుతున్న మ్యాచ్ లో న్యూజిలాండ్ యువ క్రికెటర్ రచిన్ రవీంద్ర ప్రపంచ రికార్డును సృష్టించాడు. సెంచరీతో కదం తొక్కిన రచిన్... ప్రపంచ క్రికెట్ చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు. 48 ఏళ్ల ప్రపంచకప్ చరిత్రలో 25 ఏళ్ల వయసులోగా అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్ మెన్ గా అవతరించాడు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ను వెనక్కి నెట్టాడు. సచిన తన 25 ఏళ్లలోపు వయసులో ప్రపంచకప్ లలో 2 సెంచరీలు చేశాడు. అప్పుడు సచిన్ కు 23 ఏళ్ల 351 రోజులు వయసు ఉంది. తొలిసారి వరల్డ్ కప్ ఆడుతున్న రచిన్... తొలి ప్రపంచకప్ లో అప్పుడే 3 సెంచరీలు సాధించాడు. మరో 2 హాఫ్ సెంచలరీలు కూడా నమోదు చేశాడు. రచిన్ వయసు 22 ఏళ్ల 313 రోజులు మాత్రమే. మరోవైపు ఒకే ప్రపంచకప్ ఎడిషన్ లో 3 సెంచరీలు చేసిన తొలి న్యూజిలాండ్ క్రికెటర్ గా రచిన్ ఇంకో ఘనతను సాధించాడు.

## హర్మన్‌ప్రీత్‌కు మళ్లీ కోపమెచ్చింది

### ఈసారి ఏం చేసిందో తెలుసా..?



తెలంగాణ వీణ , క్రీడలు : భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కు మరోసారి కోపం వచ్చింది. అంతే.. ప్రత్యర్థి బౌలర్‌ను ఉరిమి ఉరిమి చూసింది. చివరకు అంపైర్ కలుగజేసుకోవడంతో ఈ స్టార్ ప్లేయర్ శాంతించింది. మహిళల బిగ్‌బాష్ లీగ్ లో భాగంగా నవంబర్ 3వ తేదీన మెల్‌బోర్న్ రెనెగ్రేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మ్యాచ్ సమయంలో ఈ సంఘటన జరిగింది. హర్మన్‌ప్రీత్ సిద్దంగా లేకముందే పెర్త్ బౌలర్ సోఫియా డెవినె బంతి విసిరింది. దాంతో చిర్రెత్తుకొచ్చిన హర్మన్‌ప్రీత్.. డెవిన్ వంక ఉరిమి చూసి వాగ్వాదానికి దిగింది. దాంతో, అంపైర్ కలుగజేసుకొని ఇద్దరికి సర్ది చెప్పడమే కాకుండా ఆ బంతిని రద్దు చేస్తున్నట్టు ప్రకటించాడు. ప్రస్తుతం ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్(52 నాటౌట్) అర్ధ శతకంతో రాణించినా.. పెర్త్ జట్టు 6 వికెట్లతో గెలుపొందింది.



## వరల్డ్ కప్ నుంచి పాండ్యా ఔట్

తెలంగాణ వీణ , క్రీడలు : ప్రపంచ కప్‌లో వరుసపెట్టి ప్రత్యర్థులను మట్టికరిపిస్తున్న భారత జట్టుకు ఊహించని షాక్ తగిలింది. మోకాలి గాయంతో బాధ పడుతున్న స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా.. వరల్డ్ కప్ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని శనివారం బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. అతడి స్థానంలో కుడిచేతివాటం పేసర్ ప్రసిధ్ కృష్ణ ఎంపికయ్యాడు. ఐసీసీ ఈవెంట్ టెక్నికల్ కమిటీ కూడా పాండ్యా రీప్లేస్‌మెంట్‌గా ప్రసిధ్ ఆడేందుకు అంగీకరించింది. ప్రసిధ్ ఇప్పటివరకూ 17 వన్డేలు మాత్రమే ఆడాడు. వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్‌తో పుణేలో జరిగిన మ్యాచ్‌లో పాండ్యా గాయపడ్డాడు. బౌలింగ్ చేస్తూ బంతిని అడ్డుకునే క్రమంలో అతడి ఎడమ కాలు మడతపడింది. నొప్పితో మైదానం వీడిన పాండ్యా ఆతర్వాత బౌలింగ్‌కు రాలేదు. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న హార్దిక్.. న్యూజిలాండ్, ఇంగ్లండ్, శ్రీలంక మ్యాచ్‌లకు దూరమయ్యాడు.





## ఢిల్లీని కమ్మేసిన కాలుష్యం

### ప్రాక్టీస్ సెషన్ రద్దు చేసుకున్న బంగ్లాదేశ్

తెలంగాణ వీణ , క్రీడలు : వన్డే వరల్డ్ కప్‌లో భాగంగా బంగ్లాదేశ్ జట్టు నవంబర్ 6న శ్రీలంకతో మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. అయితే.. ప్రాక్టీస్ సెషన్‌కు వెళ్లిన బంగ్లాదేశ్ ఆటగాళ్లకు ఊహించని పరిస్థితి ఎదురైంది. శనివారం ఢిల్లీలో కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో షకిబుల్ హసన్ బృందం సెషన్ రద్దు చేసుకోవాల్సి వచ్చింది. 'ఈరోజు మాకు ట్రైనింగ్ సెషన్ ఉంది. కానీ, ఢిల్లీ వాతావరణం ఏమాత్రం బాగాలేదు. ఆటగాళ్ల ఆరోగ్యం దృష్ట్యా సెషన్‌ను రద్దు చేసుకోక తప్పలేదు' అని బంగ్లా టీమ్ డైరెక్టర్ ఖలీద్ మహముద్ తెలిపారు. ఉపఖండంలో బలమైన జట్టుగా పేరొందని బంగ్లా వరల్డ్ కప్‌లో మాత్రం తేలిపోయింది. ఇప్పటివరకూ ఆడిన ఏడు మ్యాచుల్లో ఆరు పరాజయాలతో సెమీస్ అవకాశాల్ని చేజార్చుకుంది. కెప్టెన్ షకిబుల్ హసన్‌తో పాటు స్టార్ ఆటగాళ్లు లిట్టన్ దాస్, మెహిదీ హసన్ మిరాజ్, ముష్ఫికర్ రహీం భారీ స్కోర్లు చేయకపోవడం.. బౌలింగ్‌లోనూ పస తగ్గడంతో బంగ్లా ముందంజ వేయలేకపోయింది.



## 25 మందితో పేర్లతో బీఎస్పీ మూడో జాబితా విడుదల



తెలంగాణ వీణ , తెలంగాణ పాలిటిక్స్ : బీఎస్పీ పార్టీ అభ్యర్థుల మూడవ జాబితాను విడుదల చేసింది. మొత్తం 25 మంది అభ్యర్థుల పేర్లను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. మూడవ జాబితాలో కొత్త మనోహర్ రెడ్డి (మహేశ్వరం నియోజకవర్గం), డాక్టర్ దాసారపు శ్రీనివాస్ (చెన్నూరు – ఎస్సీ), ఉయక ఇందిర (అదిలాబాద్), గండికోట రాజన్న (ఆర్మూర్), మటమాల శేఖర్ (నిజమాబాద్ రూరల్), పల్లికొండ నర్సయ్య (బాల్కొండ), నల్లాల శ్రీనివాస్ (కరీం నగర్), పెద్దోళ్ళ శ్రీనివాస్ యాదవ్ (హుస్నాబాద్), కుతాడి నర్సింహులు (నర్సాపూర్), పల్పనూరి శేఖర్ (సంగారెడ్డి), మల్లేపోగు విజయరాజు (మేడ్చల్), మహ్మద్ లత్రమా అహ్మద్ (కుత్బుల్లాపూర్), గువ్వ సాయి రామాకృష్ణ ముదిరాజ్ (ఎల్బీ నగర్), రాచమల్లు జయసింహ (రాజేంద్రనగర్), ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ (అంబర్ పేట0, ఆలేపు ఆంజయ్య (కార్వాన్0, మహ్మద్ ఖైరుద్దీన్ అహ్మద్ (గోషామహల్), బొడిగెల శ్రీనివాస్ (నారాయణ పేట), శివ ఉలుకుంద్కర్ (జడ్చర్ల), మాకులు చెన్న కేశవ రావు (అలంపూర్ – ఎస్సీ), అముదాలపల్లి నరేష్ గౌడ్ (పరకాల), గజ్జి జితేందర్ యాదవ్ (భూపాలపల్లి), అయితగాని శ్రీనివాస్ గౌడ్ (ఖమ్మం), సీలం వెంకటేశ్వర రావు (సత్తుపల్లి – ఎస్సీ), మహ్మద్ అల్లాఉద్దీన్ పటేల్ (నారాయణ్ ఖేడ్)లకు చోటు దక్కింది.

## బీజేపీ నాలుగో జాబితాపై కసరత్తు

తెలంగాణ వీణ , తెలంగాణ పాలిటిక్స్ : బీజేపీ అభ్యర్థుల నాలుగో జాబితాపై కసరత్తు సాగుతోంది. ఇప్పటికి మూడు జాబితాల్లో 88 మంది అభ్యర్థులను ఖరారు చేసిన పార్టీ నాయకత్వం మిగిలిన 31 సీట్లపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్రమంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, జాతీయ నేతలు ప్రకాష్ జవదేకర్, తరుణ్ చుగ్, అరవింద్ మీనన్ భేటీ అయ్యారు. జనసేన పొత్తు ప్రకటన దరిమిలా పార్టీలో వస్తున్న వ్యతిరేకతపై చర్చించినట్టు సమాచారం. జనసేనకు కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, తాండూరు సీట్లు, వేములవాడ, హుస్నాబాద్, సంగారెడ్డి నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థుల ఖరారులో ఏర్పడిన చిక్కుముడిని విప్పడం తదితర అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. జనసేనకు కేటాయించే సీట్లతో పాటు మిగిలిన సీట్లపై అక్కడ పెద్దలతో చర్చించనున్నారని అంటున్నారు. ఏదేమైనా రెండు రోజుల్లో నాలుగో జాబితా వెలువడవచ్చునని తెలుస్తోంది. ఆరేడు సీట్లలో పార్టీ నేతల్లో తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో ఆ స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన ఉండకపోవచ్చునని చెబుతున్నారు. మరో మూడు, నాలుగు రోజుల తర్వాత వీటిని ప్రకటించవచ్చునని అంటున్నారు.

## ఇచ్చిన మాటను అమలు చేసి చూపించే ప్రభుత్వం మాది



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి సామాజిక సమతుల్యత పాటిస్తూ సీఎం వైయస్ జగన్ పాలన కొనసాగుతోందన్నారు. శృంగవరపుకోటలో సామాజిక సాధికార బస్సు యాత్రను వైయస్ఆర్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీను, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలు ప్రారంభించారు. ఎస్.కోటలో బస్సు యాత్ర ప్రారంభోత్సవ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడారు. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేస్తోందని చెప్పారు. వెనుకబడిన వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ భరోసాను సీఎం వైయస్ జగన్ కల్పించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఆర్థిక చేయూత అందించి వారి కుటుంబాల్లో సంతోషం నింపుతున్నారన్నారు. నామినేటెడ్ పదవులు, పనుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేశారని చెప్పారు. సామాజిక సమతుల్యత పాటిస్తానని సీఎం వైయస్ జగన్ ప్రజా సంకల్ప పాదయాత్రలోనే మాటిచ్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. రైలు ప్రమాదం జరిగిన రెండు నిమిషాల్లోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని సీఎం వైయస్ జగన్ అప్రమత్తం చేసి.. ఘటనా స్థలానికి పంపించారన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను, వైద్యులను ఆదేశించారన్నారు. ప్రమాద బాధితులను చూసి వాళ్లకు మానవత్వంతో పరిహారం పెంచి ఇచ్చారన్నారు. ఎస్.కోటకు ఎయిర్‌పోర్టు, సీ పోర్టు, రైల్వే కనెక్టివిటీ ఉందని, ఈ ప్రాంతాన్ని పారిశ్రామికవాడ ఏర్పాటు చేయాలని సీఎం భావిస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.

### ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన

# భద్రతా ఏర్పాట్లు - సీపీ డీఎస్ చౌహాన్



తెలంగాణవీణ, మేడ్చల్ ప్రతినిధి ; రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఎన్నికల పర్యవేక్షకుల అధికారులతో రాచకొండ కమిషనర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహాన్ , సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర , రాచకొండ జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ అవినాష్ మహంతి, రంగారెడ్డి కలెక్టర్ భారతి , మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పొట్రులు ఎన్నికల పర్యవేక్షకులు ప్రేమ్ ప్రకాష్ మీనా, ప్రియ రంజన్ వాస్తవ, శంకర్ గుప్త, వినోద్ కుమార్, ఎక్సైజ్ శాఖ , జీఎస్టీ , ఐటీ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి మేడ్చల్, మల్కాజ్గిరి, రంగారెడ్డి జిల్లాల అధికారులు, రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో తీసుకున్న భద్రతా చర్యలు, అవసరమైన చోట్ల ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, అక్రమ నగదు తరలింపు, నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న అక్రమ మద్యం వంటి మీద నమోదు చేసిన కేసులు, ఎన్నికల బందోబస్తు సంబంధించిన అంశాలను చర్చించారు. రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహాన్, అధికారులు తమ తమ శాఖల తరపున చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న భద్రతా చర్యల గురించి వివరించారు.

రాచకొండ, సైబరాబాద్ ల పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను పకడ్బందీగా, పారదర్శకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించామన్నారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారి సమక్షంలో సీజ్ చేయించి ప్రొసీజర్ ప్రకారం డిస్ట్రిక్ట్ సర్వెలెన్స్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీం లు విధుల్లో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి ఐపిఎస్, ఎల్ బి నగర్ డీసీపీ సాయి శ్రీ, ఆదాయ పన్ను, జీఎస్టీ శాఖ, ఎక్సైజ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఉప్పల్ నియోజకవర్గంలో

# బీఆర్ఎస్‌కు పెరుగుతున్న బలగం

**బండారి లక్ష్మారెడ్డికి పెరుగుతున్న ఓటు బలం...**
**జోరుగా ప్రచారం...**
**కొనసాగుతున్న చేరికలు**



తెలంగాణవీణ, ఉప్పల్ : ఉప్పల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న భారీ చేరికలతో, ఓటు బలాన్ని భారీగా పెంచుకుంటూ బండారి లక్ష్మారెడ్డి కారు హై స్పీడ్ తో దూసుకెళ్తుంది. కాంగ్రెస్, బిజెపి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా, కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు బంగారు భవిష్యత్ ఉందని నమ్ముతూ, ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి కార్యకర్తలు భారీగా చేరుతున్నారు. తాజాగా శనివారం బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఉప్పల్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ గారి ఆధ్వర్యంలో శ్రీరామ కాలనీ , లక్ష్మీనారాయణ కాలనీ, మాజీ కార్పొరేటర్ సుగుణ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యనగర్ కాలనీ నుండి పలువురు మహిళలు, యువకులు, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలతోపార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో లక్ష్మీ నగర్ కాలనీ, మస్తాన్ ఫిరోజ్, జానీ బాషా, మిరావలి, నరేష్, చిన్న, సాయిరాం, ప్రసాద్, సందీప్, ప్రదీప్, మనోహర్, కిషోర్, నరేందర్, ఏం.సాయికిరణ్, నవీన్, ప్రవీణ్, నగేష్, సంతోష్, మహేందర్, రాకేష్, వినయ్. శ్రీరామ కాలనీ నుండి బిఆర్ఎస్ ఫౌండర్ అనితారెడ్డి, రాజ్యలక్ష్మి, ప్రశాంతి, వై.స్వప్న, ఎం.సుకన్య, ఎం.సుజాత, యం.జయ, జి.సరోజ, కే.లక్ష్మి, ఎం.లక్ష్మి, పి.సుగుబాయ్, ఎం.సంధ్య, ఎం.స్వాతి
సత్య నగర్ కాలనీ నుండి ఏం.లింగం, వెంకటేష్, కృష్ణ మోహన్ నేత, సత్యనారాయణ నేత, యాదగిరి చారి, వెంకటేష్ చారి, ఏక స్వామి, సురేష్, ఎల్.శివ, దేవరాజు, కరుణాకర్ రాజు, నాగయ్య, అర్. వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**బీఎల్ఆర్ కు 'టూ వీలర్ మెకానిక్స్ ' వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు...**

ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాప్రా సర్కిల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాక్షేత్రంలో అందరికి అందుబాటులో ఉంటూ, అందరి కష్టాలు తీరుస్తూ, ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి భరోసా ఇస్తున్న, బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత తమ టూ వీలర్ మెకానిక్ కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగిన ప్రధాన్యత ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, యూనియన్ కార్యాలయం, ఆరోగ్య గుర్తింపు కార్డుల జారీ, భీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## నన్ను గెలిపించే బాధ్యత మీదే..!: తలసాని



తెలంగాణ వీణ , తెలంగాణ పాలిటిక్స్ : ప్రజల బాధలన్నీ తీర్చానని.. ఎన్నికల్లో మరోసారి గెలిపించే బాధ్యత మీదేనని మంత్రి తలసాని, బీఆర్ఎస్ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట డివిజన్ బీజేఆర్‌నగర్, ముస్లింబస్తీ, బండ మైసమ్మనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మొదట బాబు జగ్జీవన్‌రాం, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. శాలువాలు కప్పి మంగళహారతులతో స్వాగతం పలికారు. బస్తీల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కారు గుర్తుకే ఓటేస్తామని ముక్తకంఠంతో నినదించారు. బన్సీలాల్‌పేట డీ క్లాస్‌లో జేఎన్ఎన్ఆర్ఎం ఇండ్ల వద్ద మహిళలు, బండ మైసమ్మనగర్ డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద మంత్రిపై పుష్ప వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మురికి కూపాలు, ఇరుకైన ఇండ్లలో కనీస సౌకర్యాలు ఇబ్బందులుపడుతుండడం చూసి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్రూం ఇండ్లను ఉచితంగా నిర్మించినట్లు చెప్పారు.
స్థానికంగా సీసీకెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని, కమ్యూనిటీ హాల్‌ను సైతం నిర్మిస్తామని చెప్పారు. జేఎన్ఎన్‌యూఎఆర్ఎం ఇండ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రభుత్వం లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మాణం చేపట్టి.. 70వేల ఇండ్లను అర్హులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. మరో లక్ష ఇండ్లను సైతం నిర్మిస్తామన్నారు. కానీ, ప్రతిపక్ష పార్టీల నేతలకు ఆ ఇండ్లు కనిపించకపోవడం విచారకరమన్నారు. కొందరు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వస్తారని.. తాను మాత్రం నిత్యం ప్రజలలోనే ఉంటాననే విషయం అందరికీ తెలుసునన్నారు. నిత్యం జనం మధ్యనే ఉంటూ.. ఏ అవసరం ఉన్నా అండగా ఉంటున్నానన్నారు. సమస్యలను పరిష్కరించి.. అభివృద్ధికి కృషి చేసిన తనను కారు గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.a

### మాకు 80 సీట్లు

## దాటడం ఖాయం: భట్టి



తెలంగాణ వీణ , తెలంగాణ పాలిటిక్స్ : మేడిగడ్డ బ్యారేజీపై 15 నుంచి 20వ పిల్లర్ వరకు కుంగిపోయాయని, ఇది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని కాంగ్రెస్ పార్టీ నేత, సీఎల్పీ మల్లుభట్టి విక్రమార్క అన్నారు. మధిరలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్ అబద్దాలు చెబుతోందని బీఆర్ఎస్ మంత్రులు, నేతలు అనడం విడ్డూరంగా ఉందన్నారు. అక్కడ ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. ఇంకా మేడిగడ్డలో ఏం జరిగిందో బయటకు చెప్పడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. ఈ ప్రాజెక్టుపై ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని చెప్పడం సరికాదన్నారు. ఎంతో గొప్పగా నిర్మించామని బీఆర్ఎస్ ఈ ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్పిందని, కానీ అప్పుడే పిల్లర్లు కుంగిపోయాయన్నారు.మున్ముందు బ్యారేజీతో ముప్పు ఉందని కేంద్ర బృందం చెప్పిందన్నారు. మొత్తం బ్యారేజీ పని చేయని స్థితికి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఏడో బ్లాక్ రిపేర్ చేయడానికి కూడా వీలులేకుండా ఉందని డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పిందన్నారు. మొత్తం బ్లాక్‌లను పునాదులతో సహా తొలగించి పునర్నిర్మించాలని పేర్కొంది. ఈ సమస్యను పరిష్కరించే వరకు బ్యారేజీని ఉపయోగించే పరిస్థితి కూడా లేదన్నారు. ఒకవేళ ఉపయోగిస్తే మొత్తం బ్యారేజీని పునర్నిర్మించే పరిస్థితి రావొచ్చని బృందం చెప్పిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాదని ఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఇప్పటికే అర్థమైందన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ఇటీవల తమ పార్టీకి 80 సీట్లు వస్తాయని భావించామని, కానీ ప్రజాస్పందన చూస్తుంటే ఈ మార్క్ దాటుతుందని అర్థమైందన్నారు. కాంగ్రెస్ వస్తే ఐదు గంటల విద్యుత్ మాత్రమే ఇస్తారని, రైతుబంధు రాదని బీఆర్ఎస్ అసత్య ప్రచారం చేస్తోందన్నారు. తాము ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయన్నారు. అధికారంలోకి రాగానే వీటిని అమలు చేస్తామన్నారు. సీపీఐతో పొత్తుకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయన్నారు.